నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com



ఓపీ, అనస్తీషియా ఫీజు పెంపును విరమించుకోవాలి

● నిబంధనలకు విరుద్ధమైన ఆసుపత్రులపై చర్యలు చేపట్టాలి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రయివేటు ఆసుపత్రులలో ఓపీ, అనస్తీషియా ఫీజుల పెంపును వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) కార్యాలయంలో ఇప్ప సతీష్ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కమిటీ సమావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ పట్టణంలో ప్రైవేటు ఆసుపత్రులు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్నారన్నారు. ఓపీ, అనస్తీషియా ఫీజులను పెంచుతూ దోపిడికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వైద్యం పేరుతో ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లు చేస్తూ ధనర్జానే ధ్యేయంగా పలు ఆసుపత్రుల యాజమాన్యాలు నిబంధనలను ఉల్లంఘిస్తున్నారన్నారు. ఫీజుల పట్టికలో పేర్కొన్న ఫీజులకు విరుద్ధంగా అధికంగా వసూళ్లు చేస్తున్నారని తెలిపారు. పీఆర్‌వోలు, ఆర్‌ఎంపీల వద్దకు వెళ్లి కమీషన్‌లను ఆశ జూపుతూ వారు రెఫర్ చేసిన రోగుల వద్ద అధిక ఫీజు వసూళ్లు చేస్తున్నారన్నారు. పలు ఆసుపత్రులు ఎలాంటి గుర్తింపు లేకుండానే నిర్వహిస్తున్నారన్నారు. వైద్యాధికారులు ఆసుపత్రులను పర్యవేక్షించకుండా పరోక్షంగా దోపిడికి అండగా నిలుస్తున్నారని విమర్శించారు. ఆసుపత్రులలో రోగులకు కావాల్సిన కనీస వసతులు లేవని, కావాల్సిన వైద్య పరికరాలు లేకుండానే వైద్యం చేస్తున్నారని తెలిపారు. వివిధ రక్త, మూత్ర పరీక్షల పేరిట అధిక బిల్లులు వేస్తున్నారని, ఆసుపత్రులలోనే మెడికల్ షాపులు నిర్వహించడం వల్ల వైద్యులు రాసిన కంపెనీ మందులే అనివార్యంగా తీసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఐఎంఏ ఓపీ ఫీజులను పెంచాలని నిర్ణయించడం సరైందికాదని వెంటనే విమరించుకోవాలన్నారు. వైద్యాధికారులు వెంటనే ఆసుపత్రులను తనిఖీలు చేపట్టి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని లేకపోతే ఆసుత్రుల ఎదుట ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశంలో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ సభ్యులు కందికొండ రాజు, ఎండీ.ఫరిదా, వజ్జంతి విజయ, బిట్ర స్వప్న ఉదయగిరి నాగమణి, నర్సింహారాములు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

విధులకు హాజరైన సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు



నవతెలంగాణ - చెన్నారావుపేట

సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులు సమ్మెను విడిచి విధులకు హాజరయ్యారు. మంగళవారం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో మండల సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు మండల విద్యాశాఖాధికారి బైరి సరళ కు విధులకు హాజరు అవుతున్నట్లు వినతి పత్రం అందజేశారు. గత నెల 10వ తేదీ నుండి సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు తమ డిమాండ్స్‌ను ప్రభుత్వం నెరవేర్చాలని నిరవధిక సమ్మెకు దిగడం జరిగింది. సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలను పరిష్కారానికి సానుకూలంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హామీ ఇవ్వడంతో, ఉద్యోగ భద్రత, పే స్కేల్ అమలు గురించి మంత్రి వర్గ ఉప సంఘంలో అతి త్వరలోనే చర్చించి నిర్ణయం తీసుకుంటామని, మిగిలిన అంశాలను విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ సంచాలకులు , సమగ్రశిక్షా స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్‌కు పంపించి ఆమోదయోగ్యం అయ్యేలా చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే సమ్మె కాలానికి వేతనం చెల్లిస్తానని స్పష్టం చేయడంతో ఉపముఖ్యమంత్రి ఎస్‌పీడీ ఆదేశాలతో మంగళవారం నుండి వారి విధులకు హాజరయ్యారు. కేజీబీవీ సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు సైతం విధులకు హాజరు కావడం జరిగింది. ఈకార్యక్రమంలో సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు శోక్,యాదగిరి, రాము, ఇందిరా, నర్సింహరాములు, సంపత్, స్వామి, బాలు, శిల్ప, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర పద్మశ్రీ అవార్డు గ్రహీత గడ్డం సమ్మయ్యను మంగళవారం జెడ్పీ కో-ఆప్షన్ మాజీ సభ్యుడు మహ్మద్ సర్వర్, దౌలత్ నగర్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈసన్మానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వం కళాకారులను ఇంత గొప్ప అవార్డు ఇవ్వడం గర్వాంగ భావించాలని వారన్నారు. మంగళవారం ఒక ప్రయివేట్ కార్యక్రమంలో దౌలత్‌నగర్ కు వచ్చిన రాష్ట్ర పద్మశ్రీ అవార్డు గ్రహీత, బాల్యమిత్రుడు గడ్డం సమ్మయ్యను పూర్వ ప్రాథమిక పాఠశాల లో ఘనంగా కో-ఆప్టెడ్ సభ్యులు గ్రామస్తుల సమక్షంలో శాలువాతో సన్మానించారు. ఇటీవలే సమ్మయ్యను నూతన ప్రభుత్వం రూ.25 లక్షలు, 600గజాల ఇంటి స్థలం, నెలకు రూ.25000 వేతనం ఉత్తర్వులు ఇచ్చి సన్మానించిందన్నారు. ఈకార్యక్రమం లో అంబేద్కర్ అవార్డు గ్రహీత జంగిలి బాబు, నాయకులు దొనికి కొమురయ్య, అబ్రపూరి వెంకటేశ్వర్లు, పిండి వెంకటేశ్వర్లు, ఇట్టెబోయిన మల్లికార్జున్, గాదారి కొమ్మాలు, ఉప్పలయ్య, నరహరి, సారంగపాణి, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ నిర్వహకుని పై కేసు నమోదు..

నవతెలంగాణ- చెన్నారావుపేట

మగ్దుంపురంలోని జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో బిఫార్మసి మొదటి సంవత్సరం చదువుతున్న అవినాష్‌రెడ్డి (19) సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందాడు. నిర్మల్ జిల్లా తానూరు మండలం ఎల్వి గ్రామానికి చెందిన అవినాష్ రెడ్డి జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతూ కళాశాల కు ఎదురుగా వున్న ప్రైవేటు హాస్టల్ లో వుంటున్నాడు. సోమవారం హాస్టల్ నిర్వాహకులు మోటర్ పనిచేయడం లేదని అవినాష్ రెడ్డిని తీసుకెళ్ళారు. మోటర్ కనెక్షన్ ఇస్తున్న క్రమంలో అవినాష్ రెడ్డికి విద్యుత్ షాక్ తగిలి స్పహ కోల్పోవడం తో ఇది గమనించిన తోటి మిత్రులు నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు.అప్పటికే అవినాష్ రెడ్డి మతి చెందాడు.దీంతో మతుని కుటుంబ సభ్యులఫి ర్యాదు మేరకు ప్రైవేటు హాస్టల్ నిర్వాహకుని పై కేసు నమోదు చేసినట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్‌రెడ్డి తెలిపారు.

ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు.

నవతెలంగాణ-పర్వతగిరి

కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై బిజెపి నాయకులు రమేష్ బీధూడి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించిన తర్వాత నియోజకవర్గంలోని అన్ని రహదారులను ప్రియాంక గాంధీ చెంప బుగ్గల్లా తీర్చిదిద్దుతామని బిజెపి నేత వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యాలను వెంటనే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు. బిజెపి నాయకులకు మహిళలను కించపరచడం అలవాటుగా మారిందని విమర్శించారు.

ఉపాధ్యాయులకు మార్గదర్శకం టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ

● టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నర్సంపేట

టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఎంఈవో కొర్ర సారయ్య అన్నారు. మంగళవారం మండలంలోని మహేశ్వరంలోని జెడ్పీ పాఠశాలలో టీఎస్ యుటీఎఫ్ క్యాలెండర్ 2025ను ఎంఈవో కొర్ర సారయ్య ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్, డైరీ ఉపాధ్యాయులకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. వివిధ జీవోలు, పలు విషయాలను సవివరంగా ఉపాధ్యాయులకు మార్గదర్శకంగా ఉంటాయన్నారు. విద్యారంగ సమస్యల పట్ల నిరంతరం అధ్యయనం చేస్తూ ప్రభుత్వ విద్యను పరిరక్షించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కందకట్ల రమేష్, మండల అధ్యక్షులు ఎండీ.రాయబోసు, ప్రధాన కార్యదర్శి ఎ.హర్జియా, కోశాధికారి అర్జున్‌సాగర్, కార్యదర్శి ఇ.చంద్రశేఖర్, బాధ్యులు ఎండీ.ఇసాక్, బి.రమేష్, కుమారస్వామి, రాంబాబు, వి.రాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ.2.50 కోట్లతో రోడ్డు పనులకు శంకుస్థాపన

● శిలాఫలకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి



నవతెలంగాణ-నర్సంపేట

మండలంలోని నాగుర్లపల్లె నుంచి పర్శనాయక్ తండా, నారాయణ తండా వరకు ఎస్టీఎస్‌డీఎఫ్ కింద రూ.2.50 కోట్ల నిధులతో మంజూరైన బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శంకుస్థాపన చేశారు. మంగళవారం ఈపనులకు శిలాఫలకాన్ని ప్రారంభించారు. పర్శానాయక్ తండాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.3.50లక్షల విలువగల వాటర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకు ముందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట సంచార చేపల వంటకాల అమ్మకాల వాహనాన్ని ప్రారంభించారు. ఇందిరా మహిళాశక్తి ప్రధాన మంత్రి ఈ మత్స్య సంపద యోజన పథకం కింద మాధన్నపేట గ్రామానికి చెందిన స్వాతి లబ్దిదారుకు సంచార చేపల వంటకాల అమ్మకాల వాహనం మంజూరైంది. మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఆర్‌డీవో కౌసల్యాదేవి, జిల్లా మత్స్య శాఖాధికారి సత్య నాగమణి, డీఆర్‌వో విజయలక్ష్మీ ఏపీడీ రేణుక దేవి, ఎఎంసీ చైర్మన్ శ్రీనివాస్, ఏపీఎం మహేందర్, కౌన్సిలర్‌లు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటిని కలిసిన చాంబర్ ప్రతినిధులు



నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్ర సమాచార రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో తెలంగాణ కాటన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చాంబర్ ప్రతినిధులు హైదరాబాద్‌లో కలిశారు. ఈసందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ వ్యవ సాయ మార్కెట్‌లో రైతులు హమాలీలు, కార్మికులు, వ్యాపారులు సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న సమస్యలు, ఇంటర్నెట్ వైఫై, ఇంటిగ్రేటెడ్ వేయింగ్ మిషన్స్ పనిచేయకపోవడం వలన ఎదరవుతున్న ఇబ్బందులను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ మార్కెట్‌కు 15 కిలోమీటర్ల పరిధిలో విస్తరించి ఉన్న రైతు సరుకుల ప్రాసెసింగ్, పరిశ్రమలకు సరుకు రవాణా చేయుటకు రోడ్ల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇట్టి సమస్యల పరిష్కారానికి గతంలో మార్కెట్ అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఎలాంటి ఫలితం లేనందున జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రిగా సమస్యలను పరిష్కరించి, మార్కెట్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ సెక్షన్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగులకు బైలాపై అవగాహన తప్పనిసరి

● బైలాతోనే వీవో, ఎంఎస్ ఎన్నికలు జరగాలి
● వరంగల్ డీఆర్‌డీవో కౌసల్యాదేవి



నవతెలంగాణ-వరంగల్

సెర్ప్ ఉద్యోగులు గ్రామ, మండల సమైఖ్యల ఉప విధుల నిబంధనావళిపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని డీఆర్‌డీవో కౌసల్యాదేవి అన్నారు. మంగళవారం డీఆర్‌డీఏ సమావేశ మందిరంలో సీసీలు, ఏపీఎంలు, డీపీలకు నూతన బైలాపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సమైక్యల ప్రతినిధుల ఎన్నికలు పారదర్శకంగా జరుగుతాయని తెలిపారు. ఈసెర్ప్ ఉద్యోగులు బైలా పొందపరిచిన నియమ నిబంధనలను గూర్చి ముందుగానే సమైక్య మహిళలకు అవగాహన కల్పించిన తర్వాతనే వీవో, మండల ప్రతినిధుల ఈసీ, ఓబి ఎన్నికలు జరపాలన్నారు. వీవో ఉపవిధుల నిబంధనావళి ఉల్లంఘిస్తే చట్టపరమైన చికాకులు తప్పవని హెచ్చరించారు. స్వయంగా మోడల్ బ్యాలెట్ ఎన్నికలు నిర్వహించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అనంతరం నాబార్డ్ ఎల్డీఎం రాజు ఆధ్వర్యంలో యూనియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సమన్వయ సహకారంతో 2025 నూతన డైరీలను సిబ్బందికి డీఆర్‌డీవో అందజేశారు. ఈశిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డీఆర్‌డీవో రేణుకాదేవి, డీపీఎంలు మునిగాల దయాకర్, అనిత, సరిత, భవాని, ఏపీఎంలు ధర్మేందర్, వేణు, గోపాల్, ప్రేమ్, సుధాకర్, శ్రీనివాస్ కిరణ్, ఈశ్వర్, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్, సీసీలు, గోలి కొమరయ్య, కుమారస్వామి, శోభ, సుజాత, పద్మ, శ్రీలత, రమా, సురేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి



నవతెలంగాణ-వరంగల్

నిరుపేద కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికసాయం అందించాలని నవ తెలంగాణ వికలాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ అన్నారు. వరంగల్‌లోని 40 డివిజన్ ఉర్సు గుట్ట నానామియా తోటలో సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ఎండీ.రషీద్, మహబూబ్‌బై, ఖలీల్ పాషా అనే ముగ్గురు అంద వికలాంగులు ఒకే ఇంట్లో ఉంటూ జీవనోపాధి లేక కుటుంబ పోషణ చాలా కష్టంతో జీవిస్తున్నారు. వీరికి తినడానికి తిండి లేక ఉండడానికి ఇల్లు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. వీరి ఇంటి పరిస్థితి కూడా శిథిలావస్థలో ఉంది. వీరి ఆరోగ్య పరిస్థితి కూడా సరిగ్గా లేదన్నారు. స్థానిక మంత్రి కొండా సురేఖ మురళీధర్‌రావులు వీరిని ఆదుకొని వీరికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి వీరికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈసమావేశంలో నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సంఘం జిల్లా నాయకులు బండి చక్రపాణి, గై.సతీష్, బత్తిని రాజు, మండల వేణుగోపాల్, ఎండీ.సాదిక్‌లు పాల్గొన్నారు.

విద్యార్థినిల చదువులపై దృష్టి సారించాలి

మండల విద్యాశాఖ అధికారిని సరళ...



నవతెలంగాణ - చెన్నారావుపేట

విద్యార్థినిల చదువులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెన్నా రావు పేట మండల విద్యా శాఖ అధికారిని సరళ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా పాఠశాలలోని రికార్డులను, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయునీలతో సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థినిలకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధనను అందించాలన్నారు. అలాగే మెనూ ప్రకారం భోజనాన్ని అందజేయాలన్నారు. పదవ తరగతి విద్యార్థినిల చదువుల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. అంతేకాకుండా హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో చెన్నారావుపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పాపమ్మ, కస్తూరిబా స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి, ఉపాధ్యాయినీలు రాజ్యలక్ష్మి, షాహిన, రజిని, యశోద, కమలమ్మ, సుమలత, స్వప్న, రజిత, కవిత, ఉమలు పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన



● మార్చురీ వద్ద స్వల్ప ఉద్రిక్తత..
● విద్యార్థి సంఘాల నాయకుల అరెస్ట్

నవతెలంగాణ-నర్సంపేట

జయముఖీ ఫార్మసీ కళాశాల విద్యార్థి అవినాష్ రెడ్డి మృతికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకొని అతని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. నిర్మల్ జిల్లా తాన్వాడ మండలం ఎల్‌వీ గ్రామానికి చెందిన కొండల్‌వాపు దత్తారెడ్డి-లక్ష్మీ దంపతుల కుమారుడు అవినాష్‌రెడ్డి జయముఖీ ఫార్మసీ కళాశాలలో చదువుతున్నాడు. కళాశాల సమీపంలోని జయముఖీ హాస్టల్‌లో అవినాష్‌రెడ్డి ఉంటున్నాడు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే విద్యుత్ఘాతంతో మృతిచెందాడని అతని తల్లిదండ్రులు కొండాల్‌వాపు దత్తారెడ్డి-లక్ష్మీ, కుటుంబసభ్యులు ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని మార్చురీ వద్దకు తీసుకొచ్చిన అవినాష్ రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం చేయడాన్ని అడ్డుకున్నారు. విద్యార్థి మృతికి కారణమైన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అతని కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. ఏసీపీ కిరణ్ కుమార్, సీఐలు చంద్రమోహన్, కుటుంబ సభ్యులను నచ్చజెప్పారు. విద్యార్థి సంఘాల నాయకులను శాంతింపజేశారు. అయినా నష్టపరిహారం చెల్లించాకే పోస్టుమార్టం చేయాలని పట్టుబట్టారు. ద్వారం ఎదుట బైఠాయించి ఆందోళన చేపట్టారు. యాజమాన్యంతో పోలీసులు సంప్రదింపులు చేసినట్లు తెల్సింది. అవినాష్‌రెడ్డి స్వగ్రామానికి చెందిన పలువురు పెద్దమనుషులతో ఫోన్‌లో చర్చించారు. అయినా తగిన నష్టపరిహారం చెల్లింపుకు ముందుకు రాకపోవడంతో విద్యార్థులు దాదాపు మూడు గంటల పాటు చేపట్టిన ఆందోళన వద్దకు పోలీసులు పెద్ద సంఖ్యలో చేరుకొని చుట్టుముట్టారు. విద్యార్థి సంఘాల నాయకులను అదుపులోకి తీసుకుంటుండగా కొద్దిసేపు వాగ్వివాదం, స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకొంది. ఆందోళన వద్ద నుంచి సంఘాల నాయకులను బలవంతంగా వాహనంలోకి లాక్కెళ్లి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఆతర్వాత అవినాష్‌రెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం చేశారు. ఈఆందోళనలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్, ఏబీఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల పవన్, ఏఐఎస్‌ఎఫ్, యూఎస్‌ఎఫ్ జిల్లా నాయకులు దిడ్డి పార్థసారథి, సందీప్, ఎన్‌ఎస్‌యూ ఏబీవీపీ, ఎంఎస్‌ఎఫ్, యూఎస్‌ఎఫ్‌ఐ నాయకులు పాల్గొన్నారు.

కరీమాబాద్‌లో నకిలీ వైద్యుడి గుట్టు రట్టు

● టీజీఎంసీ, ఐఎంఎ, డ్రగ్ కంట్రోల్ అథారిటీ సంయుక్త తనిఖీలు



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ నగరంలోని కరిమబాద్‌లో నఖిలీ వైద్యుడి గుట్టు రట్టయింది. వరంగల్ నగరం కరిమాబాద్‌లో వరంగల్ జిల్లా మెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వరంగల్‌కు చెందిన ఎ.దిలీప్ ఫిజియోథెరపీ చదివి తాను డాక్టర్, జనరల్ ప్రాక్టీషనర్ అని పేర్కొంటూ చట్ట విరుద్ధంగా ఆధునిక వైద్యం ప్రాక్టీస్ చేయడంతో పాటు ఔషధ నియంత్రణ చట్ట వ్యతిరేకంగా సుమారు రూ.3 వేల విలువ గల మందులు నిల్వ అక్రమంగా ఉంచినట్లుగా వరంగల్ మెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం గుర్తించింది. సదరు ఫిజియో థెరపిస్ట్ ఎ.దిలీప్ ప్రభుత్వ అనుమతి లేకుండా క్లినిక్ ఏర్పాటు చేసి ఆశాస్త్రీయంగా అధిక మోతాదు ఆంటిబయోటిక్, స్టేరాయిడ్, నొప్పి నివారణ ఇంజెక్షన్స్ రోగులకు ఇస్తునట్లు తాను డాక్టర్ అని పేర్కొంటూ ప్రిస్క్రిప్షన్ రాస్తునట్లు అధికారులు తగు ఆధారాలు సేకరించి ఎన్ఎంసీ చట్టం 34, 54 ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేష్ కుమార్ తెలియ చేశారు. ఔషధ నియంత్రణ అధికారుల అనుమతి లేకుండా సుమారు రూ.3వేల విలువ మందులు అక్రమంగా నిల్వ ఉంచినదుకు గాను డ్రగ్స్, కాస్మెటిక్ చట్టం (1940)సెక్షన్ 18సి ప్రకారంకేసు నమోదు చేయనున్నట్లు వరంగల్ డ్రగ్ ఇన్స్పెక్టర్ అరవింద్ కుమార్ తెలియ చేశారు. ఫిజియో థెరపీ చదివిన వారు అసలు డాక్టర్స్ కాదని, వారు డాక్టర్ అని బోర్డు పెట్టొద్దని, ఆధునిక వైద్యం చేసే అర్హత కాని, అనుమతి కాని వారికి లేదన్నారు. ఈమెడికల్ టాస్క్ ఫోర్స్ బృందం తనిఖీలో టీజీఎంసీ పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ నరేష్ కుమార్, జిల్లా ఔషధ నియంత్రణ అధికారి అరవింద్ కుమార్, ఐఎంఎ రాష్ట్ర అంటీ క్వాకరీ చైర్మన్ డాక్టర్ అశోక్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఐఎంఎ కోశాధికారి డాక్టర్ శిరీష్‌లు పాల్గొన్నారు.

వికలాంగుల నిరసన



నవతెలంగాణ-వర్ధన్నపేట

వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామన్న ప్రభుత్వం మాట తప్పిందని వికలాంగులు నిరసన వ్యక్తం చేశారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో వికలాంగులు మెడపై కత్తి పెట్టుకుని ప్రభుత్వ తమ గొంతు కోసిందని నిరసన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ సంఘం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షరీఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, వరంగల్ జిల్లా ఉప ఇన్‌ఛార్జ్ గోగుల శేఖర్ రెడ్డిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

జాతరను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఐనవోలు



లక్షలాదిగా తరలివచ్చే ఐనవోలు శ్రీమల్లిఖార్జున స్వామివారి జాతరకు సంబంధించి ఏర్పాట్లపై మంగళవారం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ భక్తులు లక్షలాదిగా తరలి వచ్చే ఐనవోలు మల్లిఖార్జునస్వామి వారి జాతరను జిల్లా ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా పనిచేసి భక్తులకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత ఏర్పాట్లు చేయాలని సూచించారు. ముఖ్యంగా మంచి నీటివసతి, మరుగు దొడ్లు, పారిశుధ్యం, క్యూలైన్ల క్రమబద్ధీకరించి అందులో వేచి ఉన్నభక్తులకు మంచి నీటి వసతి, మహిళా భక్తుల సౌకర్యాల, వైద్యశిబిరాలు ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. పోలీస్,విద్యుత్, హెల్త్,రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపాలిటీ, మిషన్ భగీరథ, ఆర్అండ్‌బి, పిఆర్, ఆర్టీసీ, ఎక్సైజ్, ఫైర్, ఐబీతదితర శాఖల అధికారులు ఎండోమెంట్ అధికారులతో సమన్వయం చేసుకొని జాతరను విజయ వంతం చేసే దిశగా ప్రణాళికా తయారు చేసుకోవాలని సూచించారు. జాతరలో విక్రయించే పూజా సామగ్రి, కొబ్బరి కాయల ధరలు సాధారణ స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

అనంతరం పున్నేల్ క్రాస్ రోడ్ వద్ద దాతలచే రూ.17.99 లక్షలతో నూతనంగా నిర్మించిన స్వాగత తోరణంను ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు, టీజీకాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ప్రారంభించారు. ఈ సమీక్ష సమావేశంలో వరంగల్ కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తనాజీ వాకాడే తదితరులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



సీఎం రేవంత్‌రెడ్డి రైతు భరోసా ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కడిపికొండ చౌరస్తాలో మంగళవారం దర్గాసొసైటీ మాజీ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పేదలకు, రైతులకు,బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటూ ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ అధ్యక్షులు సత్య సదానందం, 44వ డివిజన్ అధ్యక్షులు రాజారపుస్వామి, కర్ర హరీష్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ బస్కె శ్రీలేఖ కృష్ణ, ఆకారపు శివాజీ, రాము, బస్కె రవి, దావా సతీష్‌రెడ్డి, కన్నబోయిన శంకర్, కన్నబోయిన సమ్మయ్య యాదవ్, సంపత్ , గణేష్, స్వామి, మురళి, కరుణాకర్, బస్కె ప్రణయ్, దాసరి కార్తీక్, నాయకులు రైతులు పాల్గొన్నారు.

హసన్‌పర్తి : రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలోనే రైతుల కష్టాలు దూరమై, సుఖ సంతోషాలతో ఉంటారని కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ తంగేళ్లపల్లి తిరుపతి,కాంగ్రెస్ నాయకులు పింగిలి వెంకట్‌రెడ్డి, కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, బల్సుకూరి శ్రీనివాస్,తాళ్లపెల్లి రమేష్, మేకల ఆనంద్, పెద్దమ్మ, నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

మంజులకు ఆశ వర్కర్ల సన్మానం

నవతెలంగాణ-నడికూడ



బీఆర్టీయు ఆశా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా బండారి మంజుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పరకాల, నడికూడ మండలంలోని రాయపర్తి పిహెచ్‌సి ఆశావర్కర్స్ మంగళవారం మంజులను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి అధ్యక్షులు పి.సునీత, లలిత, రమ, శైలజ, నిర్మల, రమాదేవి, సౌందర్య, పిహెచ్ సీ అశాలు పాల్గొన్నారు.

గొడిశాల స్రవంతికి డాక్టరేట్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



గొడిశాల స్రవంతికి కాకతీయ యూనివర్సిటీ నుండి కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ లో డాక్టరేట్ ప్రధానం చేసింది. 'పర్ఫామెన్స్ అనాలసిస్ ఆఫ్ టెలికామ్ ఇండస్ట్రీ ఎస్టడీ ఆఫ్ సెలెక్ట్ ఎంటర్‌ప్రైసెస్' అనే థీసిస్‌ను ప్రొఫెసర్ పి.కృష్ణమాచారి పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తిచేశారు. ప్రస్తుతం స్రవంతి హైదరాబాద్ లోని అవినాష్ కాలేజీ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్‌లో అసోసియేట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ కామర్స్ అండ్‌బిజినెస్‌అండ్‌మేనేజ్మెంట్ ప్రొఫెసర్ కట్లరాజేందర్, ప్రొఫెసర్ అమరవేణి, ప్రొఫెసర్ నరసింహచారి, ప్రొఫెసర్ వరలక్ష్మి, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫణీంద్ర, పరిశోధకులు డాక్టర్ స్రవంతిని అభినందించారు.

పార్టీకి సేవలందించే అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-కమలాపూర్

కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ సేవలందించడానికి పార్టీ కమలాపూర్ మండల అధ్యక్షుడుగా అవకాశం కల్పించాలని సీనియర్ నాయకులు పోడేటి బిక్షపతి అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా కాంగ్రెస్ కష్టసుఖాల్లో భాగస్వాముడనై పార్టీ అభ్యర్థులగెలుపుకు అంకితభావంతో పనిచేశానని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్‌బాబుకు విన్నవించారు. అవకాశం కల్పిస్తే ప్రాణమున్నంత వరకు పార్టీకి సేవలందించేందుకు దళిత సామాజికవర్గం నుండి సిద్ధమని విన్నవించారు.

బాధితునికి ఫోన్ అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-వేలేరు



పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ట్రేస్‌అవుట్ చేసి బాధితునికి ఎస్‌ఐ ఎ.సురేష్ అందించారు. ఎస్‌ఐ మంగళవారం వివరాలు తెలుపుతూ వేలేరు మండలంలోని కన్నారం గ్రామానికి చెందిన ఎండి.రజాక్ సెల్ ఫోన్ తన షాప్ కు వెళ్లే మార్గంలో పోగొట్టుకోగా ఫోన్ కొద్దిసేపటికే స్విచ్ఛాఫ్ అయ్యింది. వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా నెంబర్‌ను బ్లాక్‌చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ అవుట్ చేసి బాధితునికి అప్పగించగా బాధితుడు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపారు.

ఎన్ఐటి వరంగల్ ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ప్రారంభం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ , ఎన్ఐటి వరంగల్, సెంటర్ ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ సహకారంతో టీచ్ 2025 టీచింగ్ ఇంగ్లీష్ విత్ ఏఐ, క్రిటికల్ పెడగాగి అండ్ హిస్టరీ పేరుతో ఈనెల 7 నుండి 11 వరకు ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ని నిర్వహిస్తోంది. ప్రారంభ సెషన్‌లో శ్రీలంకలోని డిప్యూటిడైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ దర్శన సమరవీర ఆలోచింపజేసే కీలకోపన్యాసం చేస్తూ 21వ సెంచరీ లో ఎదురవుతున్న సవాళ్లను ఎదుర్కొనేందుకు అధ్యాపకులను సిద్ధం చేసేందుకు సమకాలీన బోధనా పద్ధతులతో ఏఐ ఆధారిత ఆవిష్కరణలను చేయాల్సిన అవసరాన్ని ఎత్తిచూపారు. సెంటర్‌ఫర్ ట్రైనింగ్ అండ్ లెర్నింగ్ హెడ్, ప్రొఫెసర్ టి.కిషోర్‌కుమార్, ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్ఈపి 2020కి అనుగుణంగా బోధనా పద్ధతులను మెరుగుపరచడంలో మరియు డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలను ప్రోత్సహించడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విభాగం అధిపతి ప్రొఫెసర్ ఎం. రాజా విశ్వనాథన్ , ప్రొఫెసర్ ఆర్. వెన్నెల సమన్వయం చేశారు. ప్రొఫెసర్ ఆర్. వెన్నెల భారతదేశంలోని వివిధ ప్రతిష్టాత్మక సంస్థల నుండి ప్రముఖ వక్తలను పరిచయం చేశారు. ప్రోగ్రామ్ థీమ్‌లను వివరించారు. హెచ్‌అండ్‌ఎస్ఎస్ విభాగానికి చెందిన అధ్యాపకులు, పరిశోధకులు గరిమా సుఖ్వాల్, కెఎస్‌అహిమా, ఈవెంట్ ప్రణాళిక, విజయవంతంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపీ ప్రియాంకగాంధీపై ఢిల్లీ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదూరి చేసిన అనుచితవ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మహిళలంటే కనీస గౌరవ, మర్యాద లేని వ్యక్తికి బీజేపీ టికెట్ ఇచ్చి వారి ఓట్లు వేయమని అడగటం సిగ్గుచేటన్నారు. రమేష్ బిదూరి వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, బీజేపీ రమేష్ ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి పక్కన పెట్టి మత విద్వేషాలు, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయడం సరికాదన్నారు.బీజేపీ పార్టీ దేశ అభివృద్ధి కోసం పాటుపడాలని,మహిళలను గౌరవించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బొట్ల చక్రపాణి



నవతెలంగాణ-సుబేదారి

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆల్‌హమాలీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి బొట్ల చక్రపాణి డిమాండ్ చేశారు. మంగళవారం హమాలీ కార్మికుల జిల్లా కమిటీ సమావేశం ఆర్ట్స్ అండ్‌సైన్స్ కళాశాల ఆడిటోరియం ఆవరణలో రవి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన చక్రపాణి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా హమాలీ కార్మికులు చేస్తున్న ఎగుమతి దిగుమతుల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి సెస్‌ల రూపంలో కోట్ల రూపాయలు వస్తున్న హమాలీ సంక్షేమం కోసం ప్రభుత్వం నయాపైసా ఖర్చు చేయడం లేదన్నారు. అందుకే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వీరిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న సిమెంట్, ఐరన్, ఇతరషాపుల్లో హమాలీ కార్మికులుగా పనిచేస్తు, ఎలాంటి హక్కులు లేకుండా, రోజుకు 10 నుండి 12 గంటల పనిచేస్తున్నారు. హమాలీలు నిత్యం బరువులు మోయడం వలనశరీరం బండబారిపోతుందాని నడుములు వంగిపోయి, నరాలు సచ్చుబడి పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పనిచేసి క్రమంలో ప్రమాదాలు జరిగి అనేక మంది గాయాలపాలై కాళ్లు, చేతులు విరిగిమంచాలకు పరిమితమైన హమాలీల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

వీరుచేసే పనిద్వారా ప్రభుత్వానికి వేలకోట్ల రూపాయలు వస్తున్నాయి. కాని వీరి సంక్షేమాన్ని మాత్రం పాలకులు విస్మరిస్తున్నాని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పాలకులు వీరి కసం భవన నిర్మాణ కార్మికుల తరహా సంక్షేమబోర్డు ఏర్పాటు చేసి, వీరి సంక్షేమం కోసం పనిచేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీరికి పనిభద్రత, గుర్తింపులు ఈఎస్ఐ, పీఎఫ్ ప్రమాదబీమా,ఆరోగ్య భీమ, సౌకర్యాలు కల్పించాలని విల్లా పిల్లల చదువులకు ప్రభుత్వం సహాయం చేయాలని, వయసుపైబడ్డ తరువాత హమాలీ పని చేయలేకపోతున్నారని, దీంతో వారి కుటుంబాలు గడిచే పరిస్థితి లేదని ప్రభుత్వం వీరికి పెన్షన్ 50ఏళ్ల పైబడిన హమలీ కార్మికులకు రూ.10వేల పెన్షన్ ప్రతీనెలా ఇవ్వాలని హమాలీ కార్మికులు మరణిస్తే రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇచ్చి, వారి కుటుంబాన్ని అదుకోవాలని, పని ప్రదేశాలలో మంచినీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలతో కూడిన ఆఫీసు నిర్మాణం చేయాలి. ప్రభుత్వపథకాల్లో హమాలీలకు మొదటి ప్రాధాన్యతనిచ్చి హమాలి కార్మికులందరికీ ఇందిర మ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో రాబోయే రోజులలో పెద్దఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు

ఈ సమావేశంలో జిల్లా కమిటీ నాయకులు వెంకన్న, ఆదాం, మల్లేశం ,అంజయ్య, కమల్, వెంకటప్ప, రామ్మూర్తి, రమేష్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేళ.. సందేహాలు

- ఇందిరమ్మ ఇళ్ల సర్వే ఇలా..
- ఇళ్ల పథకంలో చిక్కుముడులు



నవతెలంగాణ-నయీంనగర్

ఇందిరమ్మ ఇళ్ల పథకం దరఖాస్తుల సర్వే ప్రస్తుతం కొనసాగుతోంది. ప్రజాపాలన గ్రామసభల సందర్భంలో సంక్షేమ పథకాల లబ్ధికోసం ఆర్జీలను స్వీకరించిన విషయం తెలిసిందే. ఇందులోనే సొంత స్థలం ఉండి ఇల్లు నిర్మించుకుంటే రూ.5 లక్షల ఆర్థిక సహాయం, స్థలం లేని వారికి ఇంటి స్థలంతో ఇల్లు నిర్మించి ఇచ్చే అవకాశం ఉంది. దీన్ని ఎంచుకున్న వారి వివరాలను ఇటీవల అందుబాటులోకి వచ్చిన 'ఇందిరమ్మ ఇళ్లపథకం' యాప్‌లో పొందుపర్చారు. ఆ డేటా ఆధారంగా ప్రభుత్వ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వేచేస్తూ వివరాలు పరిశీలిస్తున్నారు. దరఖాస్తుదారు, స్థలం, దస్తావేజుల ఫొటోలు తీసియాప్‌లో నమోదుచేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజల నుంచి వారికి పలు సందేహాలు, ప్రశ్నలు ఎదురవుతున్నాయి. వాటిని నివృత్తి చేయటంలో సిబ్బంది విఫల మవుతున్నారు. ఏం చెప్పాలో తెలియక తర్జనభర్జన పడుతున్నారు.

వీటిని నివృత్తి చేయండి సారూ..

ప్రజాపాలన సభల్లో దరఖాస్తులు స్వీకరించి దాదాపు ఏడాది కావొస్తోంది. అప్పట్లో తెల్లరేషన్‌కార్డు ఉన్నవారికి పథకాలు అనటంతో కొందరు సొంతంగా ఖాళీస్థలం ఉన్నా ఇంటి పథకానికి దరఖాస్తు చేయలేదు. ఇప్పుడేమో రేషన్‌కార్డు లేకున్నా అర్హులే అంటున్నారు. కానీ, దరఖాస్తు చేద్దామంటే వీలు కాదంటున్నారు. గతంలో పెట్టుకున్న ఆర్జీల వివరాలు యాప్‌లో పొందుపర్చారు. వాటిని మాత్రమే సర్వే చేస్తున్నామని సిబ్బంది సమాధానమిస్తున్నారు. దంపతులిద్దరు జిల్లా కేంద్రంలో అద్దెఇంట్లో ఉంటూ చిన్నపనులు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటూ ప్రజాపాలనలో ఇంటి కోసం దరఖాస్తు చేశారు. వీరికి సొంతంగా ఖాళీ స్థలం ఉందని వివరాల్లో పొందుపర్చారు. కానీ, సర్వే సందర్భంలో స్థలం దస్తావేజులు అడుగుతున్నారు.

పుట్టింటివారు ఉన్న దాంట్లో ఒకపక్కగా ఉన్న వంద, నూటయాభై చదరపు గజాలు పసుపుకుంకుమల కింద ఇస్తుంటారు. వీటికి పత్రాలు రాసుకోరు. పెద్దమనుపుల సమక్షంలో రాసుకున్న పత్రమైనా తీసుకురావాలంటున్నారు. ఇప్పటికిప్పుడు రాయించుకొని రావటం ఇబ్బందే అని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్వే ప్రక్రియకు ఆటంకంగా మారటంతో సిబ్బంది స్థలంలేదని వివరాలు నమోదు చేస్తున్నట్లుగా ఫిర్యాదులొస్తున్నాయి. హనుమకొండలో ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకొనే కుంటుంబానికి వరంగల్ జిల్లాలో స్థలం ఉంది. వీరు ప్రజాపాలన దరఖాస్తు హనుమకొండలోని అద్దె ఇంటి చిరునామాతో పెట్టారు. సర్వే సిబ్బంది ఇక్కడ ఇంటి వద్ద మహిళను ఫొటో, పక్కజిల్లాలో ఉన్న స్థలం దస్తావేజుల ఫొటోతీసి యాప్లో నమోదు చేశారు. కానీ, స్థలంవద్ద మహిళను నిల్చోబెట్టి ఫొటో తీసి నమోదు చేయాలనేది నిబంధన. జీపీఆర్ఎస్ ప్రకారం ఆస్థలంలో ఇల్లు నిర్మిస్తేనే బిల్లు ఇస్తారని చెప్పారు. కానీ, సర్వే సిబ్బంది పక్క జిల్లాలో ఖాళీ స్థలం వద్ద ఫొటో విషయం చెప్పటం లేదు. ఇలాంటి దరఖాస్తులను స్థలం ఉన్న జిల్లాకు బదిలీ చేయాలని సూచించినా.. చేయటం లేదు. వీటి భవితవ్యం ఏంటనే ప్రశ్న ఎదురవుతుంది.

ఈ సందర్భంలో వృద్ధురాలైన తల్లి పేరిట రేషన్‌కార్డు ఉన్న వారు ఆమెతోనే దరఖాస్తు చేయించారు. ఇలా దరఖాస్తు చేసుకున్న వారు మృతిచెందిన ఘటనలో ఆ దరఖాస్తును యాప్‌లో కుటుంబసభ్యుల పేరు మీదకు మార్చటం లేదు. పరిశీలించటం లేదు.

తెల్లరేషన్‌కార్డు ఉన్న వారు సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే రూ.5 లక్షల ఆర్థికసాయం ఇస్తామనడంతో కొందరు వారికి ఉన్న స్థలంలో కొంత డబ్బుపెట్టి పిల్లర్లు, గోడలవరకు నిర్మించుకున్నారు. ప్రభుత్వ సహాయం మంజూరైతే మిగతా నిర్మాణం పూర్తి చేసుకుంటామని తిరుగుతున్నారు. వీరికి అవకాశం ఇవ్వటంపై అధికారుల నుంచి ఎలాంటి సమాధానం రావటం లేదు.

పేదలకు అండగా కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలు

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-ఐనవోలు

నిరుపేద కుటుంబాలకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలతో ప్రభుత్వం అండగా నిలుస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ మల్లికార్జున స్వామి ఫంక్షన్ హాల్‌లో వివిధ గ్రామాలకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 77మంది లబ్ధిదారులకు రూ.77 లక్షల 8వేల 932లు విలువ గల చెక్కులను మంగళవారం టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావుతో కలిసి ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఎంతోఅండగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని తెలిపారు. ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లిభారం తగ్గిందని తెలిపారు. ఐనవోలు మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు వసూలు చేసిన నాదృష్టికి తీసుకువస్తే వారిపై కఠినచర్యలు తీసుకుంటానని ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని అర్హులను ఎంపిక చేస్తామన్నారు. మీకు ఏసమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107కి కాల్‌చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో టీపీసీ సీ లీగల్ సెల్ వైస్ ఛైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సమ్మెట్ల మహేందర్‌గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు నకరగంటి మోహన్, మాజీ ఎంపిటిసి మధు, ఎస్టీ సెల్ నాయకులు రాయపురం సాంబయ్య, మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య మండల మహిళా అధ్యక్షురాలు ఇల్లందుల ఎలీషా, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి సుధీర్‌గౌడ్, ఐనవోలు మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



స్వామివారిని దర్శించుకున్న అధికారులు, నేతలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేరుగాంచిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన సమీక్ష సమీక్ష సమావేశంలో భాగంగా తొలుత శ్రీ మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లగా ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, టేస్కాబ్ ఛైర్మన్ మార్నేనీ రవీందర్ రావు, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, మున్సిపల్ కమిషనర్ అశ్వినితానాజీవాకడేలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే, ఛైర్మన్, మేయర్ కలెక్టర్, కమిషనర్‌కు స్వామివారి శేష వస్త్రాలు అందజేసి ఆశీర్వచనం చేశారు.

మాదకద్రవ్యాలతో దారిమల్లుతున్న యువత



నవతెలంగాణ-నయీంనగర్

మాదక ద్రవ్యాల వాడకం, ధూమపానం, మద్యపానం లాంటి ప్రమాదకరమైన వ్యసనాలు యువతరాన్ని దారిమళ్లించి చెడు మార్గంలో నడిపిస్తుందని సీఐ బి. రవీందర్ ఆవేదన వ్యక్తంచేశారు. పింగళి ప్రభుత్వ మహిళా కళాశాలలో మంగళవారం ఎన్ఎస్ఎస్ యూనిట్1,2,3 ఆధ్వర్యంలో వరంగల్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో వారిచే గంజాయి, మత్తుపదార్థాల నియంత్రణపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రవీందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల్లో నల్లమందు, మార్ఫిన్, హెరాయిన్, చరస్, గంజాయి, మారిజువానా, కొకైన్, ఎల్ఎస్ డి మొదలైనవి ముఖ్యమైనవని వీటికి యువత దూరంగా ఉండాలన్నారు. ముఖ్యఅతిథి డిఎస్‌పి కే.సైదులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వాడకంవల్ల శారీరక మానసిక ప్రవర్తనలో తీవ్రమైన మార్పులు వస్తాయని, గంజాయిలో ఉండే టెట్రా హైడ్రోకెనబినాయిడ్ (టీహెచ్సీ) అనే రసాయనం వ్యక్తులను దానికి బానిసలుగా మారుస్తుందని, అది మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, చురుకుదనం సన్నగిల్లుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పింగళి మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని, ఐక్యుఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ సురేష్‌బాబు, అకడమిక్ కోఆర్డినేటర్ ఎం.అరుణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు బి.కవిత, రామా రత్నమాల, డాక్టర్ వి.మమత, అధ్యాపకులు కే.రాజేశ్వరి,డాక్టర్ రేణుక, డాక్టర్ ఆర్.లక్ష్మీకాంతం, డాక్టర్ బి.సునీత, డాక్టర్ ఎం.ప్రశాంతి, ఎస్.ఉదయశ్రీ, పద్మ , జ్యోతిర్మయి, జ్యోతి, డాక్టర్ శ్రీలత, టి.అరుణ, మధు, సారంగపాణి, డాక్టర్ టి. మహేష్, సామ్యూల్ ప్రవీణ్, యుగంధర్, లఖాన్‌సింగ్,రాజ్‌కుమార్,కృష్ణ, సౌజన్య, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి పోటీలకు కౌకొండ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-నడికూడ



తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో హనుమకొండలో ఈనెల 4న జరిగిన సోషల్ స్టడీస్ ప్రతిభాపరీక్షలో కౌకొండ ఉన్నత పాఠశాల విద్యార్థి పూరేళ్ళ సాయితేజ తెలుగు మీడియం విభాగంలో ప్రథమస్థానం సాధించారు. ఈ నెల 21న హైదరా బాద్‌లో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు హనుమకొండ జిల్లా నుండి ఎంపి కయ్యారు. తమ పాఠశాల విద్యార్థి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడంపట్ల హెచ్‌ఎం సురేందర్, సోషల్‌స్టడీస్ గైడ్‌టీచర్ సాంబరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థి తల్లిదండ్రులు, గ్రామప్రజలు హర్షంవ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్కూల్ ఛైర్మన్ గోల్కొండ అరుణ, తల్లిదండ్రులు పూరెళ్ళ రాజయ్య మంజుల, సాయికిరణ్, మేకల చిరంజీవి, మేకల రఘుపతి, ప్రశాంత్, అనిల్, అంగన్‌వాడీ టీచర్లు కమ్రూన్, తదితరులు విద్యార్థిని అభినందించారు.

ఐనవోలు మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై నిర్లక్ష్యం

- జాతరకు వారం రోజులే ఉన్న ఏర్పాట్లు ఏవి
- పాలక మండలి నియామకంపై పట్టింపేది ?
- పట్టించుకోని అధికారులు ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ జాతర మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు ఏవి అని భక్తులు వాపోతున్నారు. బ్రహ్మోత్సవాలకు ఇంకా వారం రోజులే సమయం ఉంది. రాష్ట్రంలోనే ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన శ్రీ మల్లికార్జున దేవస్థానం అశ్రద్ధకు గురవుతుంది. జాతర ఉత్సవాలకు వివిధ రాష్ట్రల నుండి జిల్లాల నుండి లక్షలాది మంది భక్తులు తరలి వస్తారని తెలిసిన కనీస ఏర్పాట్లపై పట్టించుకునే వారు కరువయ్యారు. గత సంవత్సరం బ్రహ్మోత్సవాలకు కూడా కమిటీ లేని పరిస్థితి. జాతరకు తాత్కాలిక కమిటీ వేసి దాటవేశారు. 2024 సంవత్సరం చివరలో కొత్త ప్రభుత్వం కొలువుదీరిందని కనీసం బ్రహ్మోత్సవాలకు శాశ్వత కమిటీ ఏర్పాటు చేస్తారని ఆశించినా ఫలితం శూన్యం. 2025 సంవత్సర బ్రహ్మోత్సవాలకైనా పాలకమండలిని నియమించరేమి అని ప్రజలు ముక్కునవేలేసుకుంటున్నారు.ఇప్పటికే జాతర మొదటిఘట్టం దిష్టికుంభం కార్యక్రమం డిసెంబర్ 16న జరిగింది. జనవరి 12 నుండి ఉత్సవాలు ప్రారంభమై 13న భోగి,14న మకర సంక్రాంతి, బండ్లు తిరగడం, ఫిబ్రవరి 26న మహా శివరాత్రి, శివకళ్యాణం, పెద్దపట్నం ఇలా ఉగాది వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగనున్నాయి. ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలుఅందలేదని నేపంతో భక్తుల సౌకర్యాలు, కనీస వసతుల ఏర్పాటు చర్యలు చేపట్ట లేకపోవడం పలు విమర్శలకు దారి తీస్తున్నాయి.

జాతర బ్రహ్మోత్సవాలకు స్థానికఎమ్మెల్యే, మంత్రి సుమారు నెలరోజుల ముందే సమీక్షలు నిర్వహించి, పనులు పర్యవేక్షించడం ఆనవాయితీగా వస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం మంత్రి కొండ సురేఖ జాతరపై 2024 జనవరి 8న సమీక్ష నిర్వహించారు. సమయం తక్కువ ఉన్నదనే నేపంతో అధికారుల మధ్య సమన్వయలోపంతో ఆ సంవత్సరం జాతరను విజయవంతం చేయలేకపోయారనే అపవాదును మూటగట్టుకున్నారు. 2025 సంవత్సర బ్రహ్మోత్సవాల్లో కూడా భక్తులకు ఇబ్బందులు తప్పవనే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజులే గడువు ఉంది.

పాలక మండలి కమిటీ నియామకమెన్నడూ..?

ఐనవోలుశ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలకు ఇంకా వారం రోజులే సమయం ఉంది. సంక్రాంతి నుంచి ఉగాది వరకు ఉత్సవాలు కొనసాగనుండగా ఈ మేరకు ఆలయంలో ఏర్పాటులతోపాటు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టడంలో అధికారులు, పాలక మండలి పాత్ర కీలకం. కానీ ఆలయ పాలకవర్గం ఏర్పాటుకు ఏటా ఇబ్బందులే తలెత్తుతున్నాయి. ప్రతిసారి తాత్కాలిక కమిటీలతో జాతర నిర్వహించాల్సి వస్తుంది. 2023 జనవరి 10న అప్పటి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సిఫారసు మేరకు ఒంటిమామిడిపల్లికి చెందిన మజ్జిగ జైపాల్‌ను చైర్మన్‌గా మొత్తం 14 మందితో ట్రస్ట్ బోర్డ్ ను ఏర్పాటు చేశారు.

అయితే ఆలయంలో వాటాదారుడైన జైపాల్‌ను ట్రస్ట్ మెంబర్ గా నియమించడంపై అభ్యంతర వ్యక్తం చేస్తూ ఓ వ్యక్తి హైకోర్టును ఆశ్రయించారు. దీంతో ట్రస్ట్ బోర్డు నియామకం చెల్లదంటూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఫలితంగా ఆ జాతర కూడా కమిటీ లేకుండానే బ్రహ్మోత్సవాలు జరిగాయి. ఆ వివాదం అలాగే కొనసాగుతుండగా 2024 సంవత్సరం ఆగస్టులో దేవాదాయ శాఖ అధికారులు కొత్త పాలక మండలి ఏర్పాటుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. ఔత్సాహకులు కొందరు దరఖాస్తు చేసుకోగా కోర్టు తీర్పు పెండింగ్ నేపథ్యంలో ఆ ప్రక్రియకు బ్రేకులు పడ్డాయి.

చైర్మన్ పదవి కోసం ఆశావాహుల ఆరాటం ...

ఆలయ పాలకవర్గ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసి ఔత్సాహికుల నుండి దరఖాస్తులను స్వీకరించాలి. ఆతర్వాత రూల్స్ ప్రకారం అర్హులను గుర్తించి ఎండోమెంట్ కమిషన్ ద్వారా పాలక మండలిని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో పాలక మండలి విషయంలో కాంగ్రెస్ పార్టీ పాత, కొత్త నేతల మధ్య గట్టి పోటీ నెలకొన్నట్లు ప్రజలు భావిస్తున్నారు. ఐనవోలు మండలానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత చైర్మన్ పదవిని ఆశిస్తుండగా అదే పదవి కోసం ఎన్నికల నేపథ్యంలో హస్తంపార్టీలో చేరిన మరికొందరు కూడా ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన పాత వాళ్లను కాకుండా కొత్త వాళ్లకు అవకాశం ఇస్తే సహించమని పార్టీ సీనియర్లు చెబుతున్నారు. దీంతో నాయకులకు పాలక మండలి సభ్యుల ఎంపిక సవాల్‌గా మారినట్లు తెలుస్తుంది.

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యేతో పాటు స్థానికుడైన టెస్కాబ్ చైర్మన్ రవీందర్‌రావు ఆలయ పాలకవర్గ సభ్యుల ఎంపికపై కసరత్తు చేస్తున్నట్లు భక్తులు, ప్రజలు భావించినప్పటికీ ఫలితం శూన్యం. ఎమ్మెల్యేకు, స్థానిక నాయకుల మధ్య మండలి సభ్యుల ఎంపికలో విభేదాలు ఉన్నాయని ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు. జాతర ఏర్పాట్లపై నిర్లక్ష్యానికి ఈ విభేదాలు కూడా ఒక కారణమని ప్రజలు భావిస్తున్నారు.

వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి

జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని



నవతెలంగాణ-గణపురం

ప్రతి ఒక్క వాహనదారుడు రోడ్డు నిబంధనలు పాటించాలని జిల్లా రవాణాశాఖ అధికారి సంధాని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ప్రధాన రహదారిపై జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఆటో యూనియన్, వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత అందరీ బాధ్యత అన్నారు. ఇందులో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ద్విచక్రవాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని, ఓవర్ స్పీడ్, ఓవర్ టేక్ చేయరాదని, ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు. వాహన పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కువ మరణాలు రోడ్డు ప్రమాదాల ద్వారానే జరుగుతున్నాయని అన్నారు. ఇందుకు అవగాహన లోపం, అజాగ్రత్త వల్లే కారణం అన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నిబంధలను తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్స్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ కంపెనీల్లో ఉద్యోగం చేస్తూనే...

● ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలి : మంత్రి ధనసరి అనసూయ సీతక్క





నవతెలంగాణ-గోవిందరావుపేట

ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువత ప్రైవేటు రంగంలో ఉద్యోగ కల్పన కొనసాగిస్తూనే ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నించాలని, కష్టపడి పైకి ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృ ద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా-శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం గోవిందరావుపేట మండలం చల్వా యి గ్రామంలోని పీఎస్ఆర్ గార్డెన్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీఎంఎం సంస్థల వారి ఆధ్వర్యం లో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. సి జీఎంఎం స్పెషల్ కమిషనర్ సీఈవో బి షఫీ ఉల్లా, కలెక్టర్ టీఎస్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్ర, జిల్లా అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్‌జాదవ్‌తో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించి మాటాడారు.

పలు కంపెనీల సహకారంతో రాష్ట్రంలోనే మొట్ట మొద టి సారిగా జిల్లాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరంగా ఉందన్నారు. ఇదే త రహాలో గత సంవత్సరం జులైలో జాబ్ మేళా కార్యక్ర మాన్ని నిర్వహించామని అన్నారు. జిల్లాలోని నిరు ద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూనే జిల్లా నుండి 250మంది ప్రభుత్వ ఉద్యో గాలు పొందారని అన్నారు. కొంతమంది నిరుద్యోగు లు ఉద్యోగ వేటలోనే ఉంటూ వ్యవసాయం వ్యాపార రంగాలపై దృష్టి సారిస్తున్నారని, మహిళలు ఆర్థికం గా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలను మం జూరు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ కంపెనీలలో ఉద్యోగాలు పొందిన వారు నేడు అదే కంపెనీలకు సీఈఓగా కొనసాగుతున్నారని అన్నారు. తాను చిన్న తనం నుండే అనేక కష్టాలు ఇబ్బందులు పడి నేడు ఈ స్థాయికి ఎదిగానని తనను ఆదర్శంగా తీసు కొని నిరుద్యోగులుముందుకు సాగాలని సూచించా రు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో ని ర్వహించిన జాబ్ మేళా కార్యక్రమంలో 800 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేడు 12 వేల200 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నిర్ణ యం తీసుకున్నామన్నారు. రానున్న రోజులలో ఇదే తరహాలో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వ హిస్తామని తెలిపారు. అనంతరం వివిధ కంపెనీల లో సెలెక్ట్ అయిన నిరుద్యోగ యువతకు ఉద్యోగ పత్రాలు అందజేశారు.

ఏజెన్సీ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : మంత్రి సీతక్క

- రూ.12 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- యాస్పిరేషన్ జిల్లాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలని డిమాండ్







నవతెలంగాణ -తాడ్వాయి

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలోని లింగాల, బంధాల ఏజెన్సీ గ్రామాలలో ఆమె విస్తృతంగా పర్యటించి రూ.12కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు, రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. కొడిశాల నుండి పోచాపూర్ గ్రామం వరకు రూ.4కోట్ల10లక్షలతో బీటీ రోడ్డు, ఆర్ అండ్‌బీ రోడ్డు లింగాల నుండి బొల్లేపల్లి గ్రామం వరకు రూ.4 కోట్ల10లక్షలతో బీటీ రోడ్డు, ఆర్అండ్‌బీ రోడ్డు పోచాపూర్ నుండి బందాల గ్రామం వరకు రూ.3కోట్ల80లక్షలతో బీటీ రోడ్డు, పోచాపూర్ లోని మినీ గురుకులంలో రూ.40లక్షలతో రెండు అదనపు తరగతి గదుల నిర్మాణం పనులకు ఐటీడీఏ పీఓ. చిత్రా మిశ్రా, డీఎఫ్ఓ రాహూల్ కిషన్‌జాదవ్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. అనంతరం పోచపూర్ గ్రామంలో అధికారులతో కలిసి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించి గ్రామంలో సదుపాయాల కల్పన గురించి అడిగి తెలుసుకున్నారు. మాజీ సర్పంచ్ ఆగిబోయిన రామయ్య, ఉపసర్పంచ్ యాప మోహన్ రావు, నాయకులు మకిడి ప్రశాంత్,గ్రామస్తులు మాట్లాడుతూ బంధాల లోని అల్లిమడుగు ప్రాజెక్టు నిర్మిస్తే ఐదు గ్రామాల ప్రజలు రెండు పంటలు పండించుకుంటారని తెలిపారు. కొంతమందికి సర్వేలు నిర్వహించిన, ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు రాలేదని, అల్లిగూడెం నుండి నర్సాపూర్ (పియల్) గ్రామానికి రోడ్డు సౌకర్యం, అన్ని గ్రామాల అంతర్గత రోడ్లకు సిసి రోడ్లు నిర్మించాలని మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. మంత్రి స్పందించి ఏజెన్సీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో అరులైన వారికి ఇండ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు అందజేస్తామన్నారు. గతంలో భారీ వర్షాలు కురిసిన సమయంలో బంధాల ఏజెన్సీ ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగవద్దనే ఉద్దేశంతో కంటైనర్ హాస్పిటల్ ఏర్పాటు చేశామని, వీటిని ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాల్లోని మంత్రులు ఆయా రాష్ట్రాల ఏజెన్సీ ప్రాంతాల్లో కంటైనర్ హాస్పిటల్, పాఠశాలలు ఏర్పాటు చేసుకున్నారని తెలిపారు. గతంలో కేంద్ర మంత్రిగా పనిచేసిన బలరాం నాయక్, తాను కలిసి పస్రా- లింగాల, పస్రా- మేడారం గ్రామాల రోడ్డును విస్తరించామన్నారు. చేపట్టిన పనులను రెండు మూడు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అటవీ ప్రాంతాల్లోని గ్రామాలకు రోడ్డు ఏర్పాటుకు కేంద్ర అటవీశాఖ అధికారులు సహకరించాలని కోరారు. ఏజెన్సీ గ్రామాలకు రోడ్డు నిర్మాణాలకు కేంద్ర ప్రభుత్వం గుర్తించిన యాస్పిరేషన్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని అన్నారు. అనంతరం పోచాపూర్ లోని మినీ గురుకులం పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కలసి నృత్యం చేశారు. వంట గదిని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. మినీ గురుకులం అభివృద్ధికి 40 లక్షలు వెంటనే మంజూరు చేశారు. వారం రోజుల్లో వంట షెడ్డు, డైనింగ్ హాల్ నిర్మించాలని సూచించారు. ఆర్డీఓ వెంకటేష్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ వీరభద్రం, పీఆర్ ఈఈ అజయ్‌కుమార్, ఆర్అండ్‌బి ఈఈ వెంకటేశం, డీపీఓ దేవ్‌రాజ్, ఆర్టీసీ డిఎం జోస్న, ప్రజా ప్రతినిధులు, ఇంచార్జ్ తహసీల్దార్ జగదీష్, ఎంపీడీఓ సుమనవాని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ లచ్చు పటేల్, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్ గౌడ్, సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ ఇర్ప సునిల్ దొర, ఊకే మౌనిక, నరసింహస్వామి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర సేవలు

● రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు





నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామీణ ప్రాంతాల్లో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండటానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ రోజు ప్రారంభించిన అంబులెన్స్ అందుకు నిదర్శనమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మండలంలోని కొయ్యూరు గ్రామంలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన అంబులెన్స్‌ను, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లకు ఈసిఐఎల్ సీఎస్ఆర్ నిధులతో ఎలక్ట్రానిక్ స్కూటీలను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం యాస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సూపర్వైజర్లకు ఎలక్ట్రానిక్ స్కూటీలు పంపిణీ చేశారు. జిల్లాలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాల ప్రాజెక్టు పరిధి సూపర్‌వైజర్లకు స్కూటీలు అందచేస్తున్నట్లు తెలిపారు. మల్హర్ మండలానికి 5, భూపాలపల్లికి 15 స్కూటీలు అందచేస్తున్నట్లు తెలిపారు. మల్హర్‌మండల పరిధిలో 227కేంద్రాలున్నాయని అన్నారు. అనంతరం అంగన్‌వాడీ చిన్నారులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. సంక్షేమ అధికారి చిన్నయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మధుసూదన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మల్హర్ రావు(కాటారం) :

కాటారం మండల కేంద్రంలో రూ.10లక్షలతో నిర్మించనున్న నూతన మోడల్ కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులకు, శ్రీపాద కాలనీలో రూ.10లక్షలతో నిర్మించనున్న సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, శ్రీ హర్షిత డిగ్రీ కళాశాల నుండి సినిమా హాలు వరకు రూ.10లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు, వివేకానంద పాఠశాల నుండి అయ్యప్ప గుడి వరకు రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్ పనులకు శంఖుస్థాపన చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించి పతకాలు సాధించాలి

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆకాంక్షించారు. మంగళవారం కాటారం సబ్ డివిజన్ పరిధి ప్రైవేట్ పాఠశాలల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీల బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడారు. మంథని నియోజకవర్గన్ని సరస్వతినిలయంగా మార్చడమే తమ లక్ష్యమని అన్నారు. అందుకు అందుబాటులోకి వివిధ విద్యాలయాలను స్థాపించామని అన్నారు. మారుమూల గ్రామ విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తామన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.

ఇండోర్, మినీ స్టేడియం, ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు భూసేకరణ

మహాదేవపూర్ : కాటారం మండల కేంద్రంలో క్రీడల అభివృద్ధి కోసం ఇండోర్ స్టేడియంతోపాటు మినీ స్టేడియం ఏర్పాటుకు భూసేకరణ జరుగుతుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం కాటారం మండల కేంద్రంలో విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్య క్రమం జరిగింది. మంత్రి పాల్గొని విజేతలకు బహుమ తులు పంపిణీ చేశారు. కాటారం సబ్ డివిజన్ ప్రైవేట్ పాఠశాలల ట్రస్మా అధ్యక్షుడు కొట్టే శ్రీశైలం సభ అధ్యక్షతన మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడారు. ప్రైవేటు పాఠ శాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతోందని, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ద్వారా విద్యాబోధన జరుపనున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కోట రాజబాబు, రైతు సెల్ జిల్లా అధ్యక్షుడు వొన్న వంశవర్ధన్ రావు, నాయకులు నవీన్‌రావు, దేవేందర్‌రెడ్డి, చల్ల జక్కిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెంచిన సివిల్ సప్లై హమాలి రేట్ల జీవో విడుదల చేయాలి: సీఐటీయూ, సీపీఐ(ఎం)



నవతెలంగాణ - ములుగు

సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయా లని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం రాజేందర్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ గఫూర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సివిల్ సప్లై ఎం ఎల్ఎస్ పాయింట్ వద్ద హమాలీలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం 7వ రోజుకు చేరింది. సివిల్ సప్లై డీఎం రామ్‌పతి, తహసీల్దార్ విజయభాస్కర్ రెడ్డి, ఎస్సై వెంకటేశ్వర్లు వచ్చి సమ్మె విరమించాలని కోరారు. లేదంటే ఇతర కార్మికు లతో పని చేపిస్తామని చెప్పారు. పోటీ కార్మికులను తీసుకొచ్చి పని చేయించాలని ప్రయత్నించగా కార్మికులు అడ్డుకున్నారు. పెంచిన కూలి రెట్ల జీవో వచ్చేవరకు సమ్మె విరమించేది లేదని చెప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసిందని, నూతన రేట్లకు పెంపుపై కార్మిక సంఘాల సమక్షంలో అధికారులు 2024 అక్టోబర్ 3న చర్చలు జరిపి రూ.26నుండి 29కి రేట్లు పెంచారని అన్నారు. 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియర్స్‌తో సహా చెల్లిస్తామని, మహిళా స్వీపర్‌లకు గోదాముల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం చెల్లిస్తున్న వేతనాలపై అదనంగా 1000 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఆ హామీలన్నింటిని నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

● జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని



నవతెలంగాణ - ములుగు

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని అన్నారు. మంగళవారం ములుగు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోయగూడెంను ఆకస్మికంగా సందర్శించారు. సందర్శనలో భాగంగా 10వ తరగతి విద్యార్థులతో వార్షిక పరీక్షల సన్నద్ధతపై చర్చించారు. 10వ తరగతి విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వార్షిక పరీక్షలలో 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయ బృందంతో సమావేశం నిర్వహించి పదవ తరగతి ప్రత్యేక త రగతుల నిర్వహణ, మిడ్టెన్ టెస్ట్ పేపర్లు ఫలితాలు పోర్టల్‌లో నమోదు అంశాలపై పలు సూచనలు చేశారు. వారాంతంలో పరీక్ష నిర్వహించి మూల్యాంకనం చేయా లని, విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని అన్నారు. 10వ తరగతి ప్రత్యేక తరగతులను ఎవరు కూడా నిర్లక్ష్యం చేయొద్దని అన్నారు. అనంతరం రామ చంద్రాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సందర్శించి విద్యార్థుల పఠన సామర్థ్యాలను పరిశీలించి ప్రధానోపాధ్యాయులను అభినందించారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటుకు సహకరిస్తాం



● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ -భూపాలపల్లి టౌన్

తెలంగాణ పోరాట యోధులు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు తనవంతు సహకారం అందిస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హామీ ఇచ్చారు. భూపాలపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా అధ్యక్షులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని సైతం వదులుకున్న గొప్ప పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఆయన జయంతి,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్ ,రాష్ట్ర రాజకీయ విభాగం నాయకులు గూట్ల తిరుపతి, నరసయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం నాయకులు శంకర్, విక్రమ్ సేన, రాష్ట్ర రైతు విభాగం నాయకులు రమేష్, రాష్ట్ర మీడియా సెల్ విభాగం నాయకులు శ్రీనివాస్, శేఖర్ నాని, సుభాస్ కాలనీ ఆదర్శ పద్మశాలి సంఘం అధ్యక్షులు శీను కార్యదర్శి రాజం, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

● ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు





నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 36 మంది లబ్ధిదారులకు సుమారు రూ.36లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వం పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేక, ప్రజా ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్వలేకే దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే పాఠశాలను స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా నీటి సమస్య ఉందని విద్యార్థులు తెలుపగా, మిషన్ భగీరథ డీఈఈ సంధ్యకు ఫోన్ చేసి మిషన్ భగీరథ నీటిని రెగ్యులర్‌గా ఇచ్చేలా చూడాలని కోరారు. ఈడబ్ల్యూఐడీసీ ఏఈ జీవన్‌కు ఫోన్ చేసి విద్యార్థుల సమస్యలు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్టిమేట్స్ తీసుకు రావాలని ఆదేశించారు. తహసీల్దార్ సునీత, ఎంపీడీఓ హుస్సేన్, పీఏసీఎస్ చైర్మన్ నరసింగరావు, చిట్యాల మార్కెట్ వైస్ ఛైర్మన్ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుమార స్వామి, నాయకులు రాజు, రవీందర్, లింగారవు, రాజేశ్వర్ రావు, ధర్మారావు, చందర్‌రావ్, తదితరులు పాల్గొన్నారు.

ఎరుకల అభివృద్ధికి కృషి

భూపాలపల్లి టౌన్ : ఎరుకల అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి జిల్లా ఆదివాసి ఎరుకల ఆత్మగౌరవ సభ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా అధ్యక్షుడు కేతిరి సుభాష్, ఉపాధ్యక్షుడు దుగ్యాల రాము ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ.. గణపురం మండలంలో గొప్ప చరిత్ర కలిగిన ఎరుకలి నాంచారమ్మ దేవాలయం నిర్మాణంతోపాటు దేవాలయానికి వెళ్లడానికి రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఎరుకల అభివృద్ధికి ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని తెలిపారు. ప్రభుత్వంతో మాట్లాడి పందుల పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. హైదరాబాదులోని నిజాంపేట్ లో ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమ్యూనిటీ భవన నిర్మాణం చేపడతామని తెలిపారు. పట్టణ ప్రజల కు చెందిన సుమారు రూ.2కోట్ల విలువగల పందులను గత ప్రభుత్వ అధికారులు భూపాలపల్లి పట్టణంలోని పందులను పట్టి ఇతర ప్రాంతాలకు తరలించారని తమ దృష్టికి వచ్చిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ప్రజలకు అవకాశం కల్పించాలని సంఘం నాయకులు కోరగా సానుకూలంగా స్పందించారు. తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, చల్ల నారాయణరెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిప్పాల రాజేందర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బట్టు కరుణాకర్, టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, కౌన్సిలర్లు, దాట్ల శ్రీనివాస్, రేణుక, నాయకులు శ్రీనివాస్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



నవతెలంగాణ-చిట్యాల

చదువుతోపాటు క్రీడల్లో రానించి క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతస్థాయికి ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఖేల్ ఉత్సవ్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే, చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో ఏబీవీపీ చిట్యాల యూనిట్ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన నాలుగు మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలకు హాజరై మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకొని గ్రామ మండల జిల్లా రాష్ట్రస్థాయికి ఎదగాలని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహదం చేస్తాయని అన్నారు. టీ షర్ట్ స్పాన్సర్ ముకిరాల మధు వంశీ కృష్ణ, స్వాగత్ సొంత అధ్యక్షుడు గంగాధరి రాజు, ఏబీవీపీ విభాగ సంఘటన మంత్రి కుంట హర్షవర్ధన్, చిట్యాల సిఐ, డి మల్లేష్ యాదవ్, జిల్లా యువజనశాఖ క్రీడా అధికారి చిర్రా రఘుగౌడ్, మండల వైద్యాధికారి మౌనిక, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, ఇన్‌చార్జి హెడ్మాస్టర్ శ్రీరామ్ రఘుపతి ఫిజికల్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

గుడిసెవాసులపై దాడులు ఆపాలి

ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జె దామోదర్

నవతెలంగాణ-వాజేడు

గుడిసెవాసులపై దాడులు ఆపాలని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జె దామోదర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని గుడిసెల కేంద్రం వద్ద సంఘం మండల కమిటీ సమావేశం జరిగింది. దామోదర్ హాజరై మాట్లాడుతూ ఏడాదికిపైగా మండలానికి చెందిన ఆదివాసీ గిరిజనులు, దళిత, బలహీన వర్గాల నిరుపేదలు, ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని వసతులు లేక బిక్కుబిక్కుమంటూ కాలం వెల్లదీస్తున్నారని అన్నారు. వారి ఇబ్బందులు గుర్తించి అధికారులు వారి నివాసాలకు హక్కు పత్రాలు, మౌలిక వసతులు కల్పించకుండా, గుడిసెవాసులు ఏర్పాటు చేసుకుంటున్న కొమరం భీమ్ కమ్యూనిటీ హాల్‌కు అధికారులు అడ్డుపడుతున్నారని అన్నారు. గుడిసెలు కాలి చేసి వెళ్లిపోవాలంటూ రెవెన్యూ అధికారులు ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదన్నారు. పేదల గుడిసెలను కూల్చేందుకు రెవిన్యూ అధికారులు జేసీబీ బుల్డోజర్లతో రాత్రి సమయంలో దాడి చేయటం కోసం ప్రణాళిక చేస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను రెవెన్యూ అధికారులు విరమించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు, పాయం కుమారి, కురుసం శాంతకుమారి, బచ్చల కృష్ణబాబు, బొగ్గుల రామలక్ష్మి, గొంది సీత, తదితరులు పాల్గొన్నారు.



అప్పులబాధకు తాళలేక టాటా ఏసీ డ్రైవర్ ఆత్మహత్య



నవతెలంగాణ ఏటూరునాగారం ఐటిడిఏ

మండల కేంద్రంలోని బెస్తవాడకు చెందిన భాస నాగరాజు(30) అప్పులబాధ తాళలేక పురుగుల మందు తాగి మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నాగరాజు కొన్ని సంవత్సరాలుగా డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల రెండు టాటా ఏసీ మ్యాజిక్ వాహనాలను ఫైనాన్స్‌లో తీసుకొని నడుపుకుంటున్నాడు. ప్రతినెల వాహనాలకు సంబంధించిన అప్పులు చెల్లిస్తున్నాడు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఆటో డ్రైవర్లకు మ్యాజిక్ డ్రైవర్లకు శాపంగా మారింది. ఈ వాహనాల్లో మహిళలు ఎవరు ప్రయాణించకపోవడంతో వారు ఫైనాన్స్ తీసుకున్న వాహనాలకు కిస్తీలు కట్టలేకపోతున్నారు. నాగరాజు కూడా రెండు వాహనాలకు అప్పులు ఎక్కువ కావడం దానికి తోడు వాహ నాలలో ఎవరు ప్రయాణించకపోవడంతో కుటుంబ పోషణ భారమైంది. తీవ్ర మనస్థాపానికి గురైన అతను జంపన్న వాగు రెండో బ్రిడ్జి వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న బంధువులు సంఘటన స్థలానికి వెళ్లి నాగరాజును ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దాంతో ఆ వాడలో విషాదఛాయలు అలుము కున్నాయి. కనీసం సొంత ఇల్లు లేని నాగరాజును కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఉచిత బస్సు ప్రయాణాన్ని తొల గించాలని డ్రైవర్లు వేడుకుంటున్నారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మావోయిస్టులు జనజీవన స్రవంతిలో రావాలి

- మీపై కేసులు వెత్తేస్తాం... ఉపాధి కల్పిస్తాం
- జనగామ డీసీపీ రాజమహేందర్ నాయక్



నవతెలంగాణ-లింగాలఘణపురం

మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి రండి మీపై ఉన్న కేసులు ఎత్తివేస్తామని జీవనోపాధి కల్పిస్తామని జనగామ డిసిపి రాజమహేందర్ నాయక్ మావోయిస్టులకు పిలుపునిచ్చారు. వరంగల్ కమిషనర్ ఆదేశాల మేరకు మావోయిస్టు కుటుంబాలను నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం మంగళవారం మండలంలోని నెల్లుట్లలోని వడ్డెరకాలనీకి చెందిన మావోయిస్టురాలు పందిగోటి శారద కుటుంబ సభ్యులకు కలిసి పరామర్శించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఆ కుటుంబ సభ్యులకు నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ 27 ఏళ్లుగా శారద మావోయిస్టుల్లో ఉన్నారని మీతల్లిదండ్రులు నీకోసం ఎదురు చూస్తున్నారని మీ మీద ఉన్న కేసులన్నీ ఎత్తివేయడంతోపాటు మీరు ఉండేందుకు పునరావాసం, జీవనోపాధిని కల్పిస్తామని హామీఇచ్చారు. ఈ సందర్భంగా తండ్రి చిన్నయ్య, అక్క సాయమ్మ మాట్లాడుతూ ఎక్కడున్నావు తల్లి.. నీకోసం ఎన్నోఏళ్లుగా ఎదురు చూస్తున్నామని అందరిని కోల్పోయామని మేము ఇద్దరమే ఉన్నామని మమ్ముల చూచేందుకైనా రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డి ఏసిపి పార్థసారథి, ఏసీపీ భీంశర్మ, సిఐ శ్రీనివాస్ రెడ్డి , ఎస్ఐ శ్రవణ్‌కుమార్, పోలీస్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- డీఎంహెచ్ఓ మల్లికార్జునరావు



నవతెలంగాణ-బచ్చన్నపేట

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని డిఎంహెచ్ఓ మల్లికార్జునరావు వైద్యాధికారులను హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలోని సిహెచ్సి హెల్త్ సెంటర్లో ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగుల పర్యవేక్షణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోని రైతులు తమ విధులను సక్రమంగా చేపట్టాలని ఎవరు కూడా నిర్లక్ష్యంగా ఉండకూడదని అలా ఉన్నవాళ్లు ఎవరైనా ఉన్నట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇప్పటినుండి ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా కేంద్రం నుండి తీసుకువచ్చే మందులను ఫార్మాసిస్టు ఏ రోజుకు ఆరోజు పోర్టల్‌లో అప్డేట్ చేయాల్సిందిగా ఫార్మసిస్టుకు సూచించారు. అలాగే ప్రతిరోజు ఆసుపత్రి నుండి 40 మంది పేషంట్ల శాంపిల్స్ సేకరించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ శ్రీనివాస్, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఉపాధ్యాయల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తాత్సారం చేయడం తగదని పేర్కొంటూ, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషి చేయాలని డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు సురేష్, నాయకులు వేణుగోపాల్ డిమాండ్ చేశారు. డీటీఎఫ్ మండల శాఖ డైరీ,నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం జఫర్‌గడ్ హెచ్ఎం పద్మ చేతులమీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పబ్బా వేణు, బాలప్రతాప్ రెడ్డి, సదానందం శ్రీకాంత్, నాగయ్య, రాము, సునిత తదితరులు పాల్గొన్నారు.

ఎగువ ప్రాంతానికి సాగునీరు అందించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



మల్కాపూర్ గ్రామంలోని ఎగువ ప్రాంతానికి సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మల్కాపూర్ గ్రామానికి చెందిన రైతులు, నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి, వినతిపత్రాన్ని అందజేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా లింగంపల్లి గ్రామంలోని మైసమ్మ చెరువును నింపితే తమ గ్రామంలోని ఊర చెరువు, ఎర్ర కుంటలను గ్రావిటీ ద్వారా నింపితే మల్కాపూర్ ఎగువ ప్రాంతానికి చెందిన రైతులకు వెయ్యి ఎకరాలకుపైగా సాగునీరందుతుందని విన్నవించినట్లు రైతులు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, గుర్రాల వెంకట్‌రెడ్డి, నామాల మల్లేశం, పసుల వెంకటేష్, పెనుకుల రాజు, ఊరడి సతీష్‌లు పాల్గొన్నారు.

ప్రాణరక్షణ కోసం హెల్మెంట్ ధరించాలి : ఎస్ఐ

నవతెలంగాణ-పాలకుర్తి



ప్రమాదాల భారీ నుండి ప్రాణాలను కాపాడుకునేందుకు ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని పాలకుర్తి ఎస్సై దూలం పవన్‌కుమార్ సూచించారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా వరంగల్ సిపి అంబర్‌కిషోర్‌ఝా ఆదేశాల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని గల రాజీవ్‌గాంధీ చౌరస్తాలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని గులాబీ పూవును అందజేశారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాజిరెడ్డి, కానిస్టేబుల్ రాజ్ కమార్ తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలోని టీఎస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు మంగళవారం స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఎస్ ఎక్స్ కార్నర్ స్కీం ల్యాబ్ ను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఒకరితో ఒకరు పోటీపడి చదివి ఉన్నత విద్యను అభ్యసించాలని ఈ ల్యాబ్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థినిలకు ఎంతో ఉపయోగపడుతుందని ఇటువంటి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

బిసి డిక్లరేషన్ ను వెంటనే అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలని బిజెపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. బీసీ డిక్లరేషన్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసిల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాసోజు సమ్మయ్య చారి, దుంపల సంపత్, వేల్పుల దేవరాజు, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, నిరంజన్ రెడ్డి, మారం రవికుమార్, పబ్బా సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని చాగల్లుకు చెందిన అక్కనపల్లి ఉప్పలమ్మ మరణించగా, మంగళవారం కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్, మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల సారంగపాణి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈకార్యక్రమంలో మాదిరెడ్డి రాఘవరెడ్డి, అన్నెపు ఐలయ్య, పొన్న రాజేష్, సిరికొండ రమణాచారి, మారేడుపాక రమేష్‌లు పాల్గొన్నారు.

భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారం : కలెక్టర్ రిజ్వాన్‌బాషా



నవతెలంగాణ-జనగామ

భవిష్యత్తు అంతా విజ్ఞానంపైనే ఆధారపడి ఉంటుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని స్టేషన్‌రోడ్డులో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షెల్ కంపెనీ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఎన్‌ఎక్స్‌కార్నర్ (స్టీమ్ ల్యాబ్)ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి విజ్ఞాన ప్రయోగశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవిష్య త్తు మొత్తం విజ్ఞానం మీదే ఆధారపడి ఉందని, అందుకోసం ఈ ప్రయోగశాల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం కలిగిస్తుందన్నారు. అలాగే పాఠశాలవి ద్యార్థులతో అనేక అంశాలపై ప్రశ్నలువేస్తూ వారి తెలివితేటలను పరిశీలించి, విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని అభినందించారు.అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

ఈ కార్యక్రమంలో డీఈవో ఎం.రమేష్, బాలికల జూనియర్ కళాశాలప్రిన్సిపాల్ ఎస్.సునంద, హెచ్ఎం వి.కృష్ణమూర్తి, ఏఎంఓ శ్రీనివాస్, సిఎంఓ బి. నరసింహారావు, జిసిడిఓ గౌసియా బేగం, సైన్స్ ఆఫీసర్ సిహెచ్.ఉపేందర్, ఎంఈవో వి.రాజేందర్, తొర్రూరు హెచ్ఎంరమేష్, స్మైల్ ఫౌండేషన్ సిబ్బంది, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీఎకరాకు సాగునీరు అందించేందుకు చర్యలు : ఎమ్మెల్యే

- రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు
- సమన్వయంతో సాగునీటి సమస్యను పరిష్కరించాలి
- రిజర్వాయర్ పనులను పూర్తి చేసేందుకు చర్యలు



నవతెలంగాణ-పాలకుర్తి

రబిసీజన్‌లో రైతులు సాగు చేసుకున్న పంటలు ఎండిపోకుండా ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నీటిపారుదలశాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. గోదావరి జలాలతో పాటు, ఎస్సారెస్పీ జలాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రబి సీజన్‌లో సాగునీరు అందించడంలో రైతులను ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. దేవాదుల ద్వారా గోదావరి జిల్లాలు, ఎస్సారెస్పీ జలాలు అందించేందుకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు సాగు చేసుకున్న పంటలు ఎండిపోకూడదని, ప్రతిఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి సమస్యలను, పనులను పూర్తిచేసేందుకు అధికారులు దృష్టిపెట్టాలని సూచించారు. పెండింగ్ పనులను పూర్తి చేయించే విధంగా కాంట్రాక్టర్లపై ఒత్తిడి తీసుకురావాలని, పనిచేయని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సారెస్పీ జలాలతో తొర్రూరు మండలంలో రైతులు ముంపుకుగురికావడంతో సుమారు 200 ఎకరాల్లో పంట నష్టపోతుందని తెలిపారు. ముంపు సమస్యను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రైతుల పంటలను కాపాడడంతో పాటు రైతులకు సాగునీరు అందించడంలో అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. సమన్వయంతో సాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు.

పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. చెన్నూరు రిజర్వాయర్ తూము సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కెనాల్ మరమ్మతులకు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈసీజన్‌లో రైతులకు సాగునీరే జీవనాధారం అని తెలిపారు. కాలువలపై ఆధారపడి రైతులు పంటలను సాగు చేసుకున్నారని, పంటలకు సరిపడా సాగునీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. రైతులకు సాగునీరు అందించి పాలకుర్తి నియోజకవర్గాన్ని సశస్యమలం చేయడమే తన ముందున్న ప్రధాన లక్ష్యం అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. పాలకుర్తి, దేవరుప్పుల మండలాలకు దేవాదుల 4ఎల్ కెనాల్ ద్వారా సాగునీరు అందుతుంది. ఫోరెల్ కెనాల్ రైతులకు మాత్రమే సాగునీటి ప్రధాన సమస్య ఏర్పడుతుంది. ఫోరెల్ కెనాల్ సాగు నీటి సమస్యను పరిష్కరించేందుకు నీటిపారుదల శాఖ అధికారులతో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అధికారులు గైరాజర్ కావడం చర్చనీయాంశంగా మారింది. 4ఎల్ అధికారుల గైర్హాజరు పట్ల ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం పట్ల మండిపడ్డారు. 4ఎల్ కెనాల్ పై ఆధారపడిన రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఫోరెల్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈలు ప్రవీణ్‌కుమార్, రమేష్ బాబు, డిఈలు శ్రీకాంత్, సునీల్, పూర్ణచందర్, పాలకుర్తి, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోతు హమ్యా నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిగౌడ్, ధరవత్ సురేష్ నాయక్, ముద్దసాని సురేష్, రవీందర్ రెడ్డి, ఎర్రబెల్లి రాఘవరావు, జలగం కుమార్, చిలువేరు కృష్ణమూర్తి, గడ్డం యాక సోమయ్య, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి తోపాటు నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

కళ్లెం డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు కరెంటు సౌకర్యం కల్పించాలి

- సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి



నవతెలంగాణ-జనగామ

జిల్లాలోని లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో నివాసం ఉంటున్ననిరుపేదలకు తక్షణమే కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరుతూ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాకు వినతిపత్రం అందజేశారు. కరెంటు సౌకర్యం కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీపీఐ(ఎం)పార్టీ ఆధ్వర్యంలో నిలువ నీడలేని నిరుపేదలను గుర్తించి రెండేళ్ల క్రితమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో నివాసంఉండేలా సీపీఐ(ఎం)పేదల తరపున పోరాటం చేస్తుందన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు నిర్మించిన కాంట్రాక్టర్ రూ.60 వేల కరెంటు బిల్లు బకాయి ఉంటే ఈ బకాయిని ఈ పేదలే చెల్లిస్తే కరెంటు సౌకర్యం కల్పిస్తామని అధికారులు చెబితే కరెంటు బిల్లుల బకాయిలు చెల్లించారని తెలిపారు.అయినప్పటికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు కరెంటు ఇవ్వకుండా ఇబ్బందులను పెట్టడం సమంజసం కాదని వారన్నారు.

ఈ విషయాన్ని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి సంబంధిత అధికారులకు చెప్పిన ఫలితం లేకుండా పోయిందన్నారు. విద్యుత్ సౌకర్యం కల్పించి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని వారు కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం)లింగాలఘణ పురం మండల కార్యదర్శి బొడ్డు కర్ణాకర్, మండల కమిటీ సభ్యులు తూటి దేవదానం, మబ్బు ఉప్పలయ్య, ఎండి.అతియా, డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వీధివ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి : సీఐటీయూ



నవతెలంగాణ-జనగామ

జనగామ మున్సిపల్ పరిధిలో స్ట్రీట్ వెండర్స్‌ను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో చిరువ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మధు అధ్యక్షతన సమావేశం నిర్వహించుంచు విజేందర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ రోజురోజుకు విస్తరిస్తున్న జనగామ పట్టణంలో వెండర్స్ కూడా పెరుగుతున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ కలెక్టర్ పర్యవేక్షణలో వెండర్స్‌ను గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. మున్సిపల్ అధికారులు రోడ్లపై తోపుడుబండ్ల చిరు వ్యాపారాలు చేసుకోనివ్వకుండా అభివృద్ధి పేరుతో ఇబ్బందులు పెట్టడం సరికాదన్నారు.

ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి సహకారం లేకుండా స్వయంకృషితో ప్రైవేట్ వ్యక్తుల వద్ద ఫైనాన్సో అప్పులు తెచ్చుకొని కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, సోడా,చెప్పులు కుట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఈ కొద్దిపాటి ఉపాధిని చేసుకోనివ్వ కుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ హైకోర్టు 2022లో ఆకర్ష జోన్స్ ఏర్పాటు చేసి గుర్తింపు కార్డులు ఇవ్వాలని మార్గదర్శకాలు ఉన్న మున్సిపల్ అధికారులు వాటిని బేకాతార్ చేస్తూ నిర్లక్ష్యం చేస్తున్నారన్నారన్నారు.

పట్టణంలోని మెయిన్ రోడ్డుకు ఆనుకొని రైల్వే స్టేషన్ నుండి నెహ్రూపార్కు మీదుగా బస్టాండ్ వరకు హాకర్స్‌జోన్స్ ఏర్పాటు చేసిచిరువ్యాపారాలు సక్రమంగా సాగువిధంగా మున్సిపల్ పోలీసు అధికారులు సహకరించాలని వారు కోరారు. వెంటనే జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో వెండర్స్ తో వెండర్ కమిటీ ఏర్పాటు చేసి ప్రభుత్వం ద్వారా రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తోపుడుబండ్ల చిరు వ్యాపారుల సంక్షేమ సంఘం కన్వీనర్ మెండే రమేష్, కో కన్వీనర్ శంకర్, నాయకులు రమ్య పద్మ, ధానమ్మ, లక్ష్మి, బాలకృష్ణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆపత్కాలంలో సీఎం సహాయనిధి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పేదప్రజలకు ఆపత్కాలంలో సీఎం సహాయనిధి దోహదపడుతుందని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండలం శ్రీపతిపల్లికి చెందిన పల్లపు రిత్విక్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందగా, కుటుంబ ఆర్థికపరిస్థితి బాగోలేకపోవడంతో విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ నుండి రూ.50వేలు మంజూరీ చేయించారు. కాగా మంగళవారం చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నపెండ్యాల మాజీ సర్పంచ్ మామిడాల లింగారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, తాళ్ళపెల్లి సంపత్, రాజ్‌కుమార్, రామడుగు బుచ్చికొంరయ్య పాల్గొన్నారు.

గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి

- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో గ్రంథాలయ నూతన భవన నిర్మాణానికి నిధులు అత్యవసర మని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు కోరారు. మంగళవారం హైదరాబాదులోని పౌర గ్రంథాలయ సంచాలకులు వారి కార్యాలయంలో జరిగిన అన్నీ జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్‌లతో రాష్ట్రగ్రంథాలయ పరిషత్ చైర్మన్ ఎండి.రియాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జనగామ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు హాజరయ్యారు. జిల్లాలో గ్రంథాలయ నూత భవనంతో పాటు గ్రంథాలయాలలో ఉద్యోగాల ఖాళీల పోస్టుల గురించి ప్రస్తావించారు. అందుకోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి యం.సుధీర్, జిల్లాల చైర్మన్లు, సంస్థ కార్యదర్శులు కూడా పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

- జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్ గౌడ్



నవతెలంగాణ-జనగామ

రోడ్డు భద్రతా నియమాలను ప్రతిఒక్కరు పాటించాలని జిల్లాలో రవాణా శాఖ అధికారి శ్రీనివాస గౌడ్ అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో తుఫాన్ డ్రైవర్లు, గూడ్స్ క్యారియేజ్ డ్రైవర్లకు జనగామచౌరస్తాలో రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు రవాణా శాఖ జిల్లా అధికారి మాట్లాడుతూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించవలసిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. అందుకోసం ట్రాఫిక్ నిబంధనలను పాటించాలన్నారు. వాహనంపై వెళుతున్నప్పుడు రోడ్డుపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ, ఏఎంవిఐ మహేష్ గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

కూలీలు లేకుండానే సోషల్ ఆడిట్ గ్రామ సభ

నవతెలంగాణ-కొడకండ్ల



15వ విడత ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ గ్రామ సభ అధికారులు ఉపాధి కూలీలు, మేట్లు లేకుండానే సోషల్ ఆడిట్ గ్రామసభ తూతూ మంత్రంగా కొనసాగింది.మంగళవారం పంచాయతీ కార్యదర్శి మహేష్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభలో రిసోర్స్ పర్సన్స్ ఆడిటర్ ఎం.అనిల్ 15వ విడత ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించి గ్రామ సభలో ప్రస్తావించగా పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి. మండల కేంద్రంలోని కుమ్మరిబజారుల ఉన్నసైడ్ మురికి కాల్వకు ఫీడర్ ఛానల్‌గా పేరుమార్చి చేసి రూ.1.64లక్షలు బిల్లులు పనులు చేయని కూలీలకు పనులు చేసినట్లుగా బిల్లులు చెల్లించి, పనులు చేసిన కూలీలకు పని దినాలు తగ్గించి బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్‌అసిస్టెంట్ కుమ్మక్కయ్యారన్నారు. ఉపాధిహామీ పనుల రికార్డులు అసంపూర్తిగా ఉన్నట్లు సోషల్ ఆడిట్ నివేదిక గ్రామసభలో తెఇపారు. ఉపాధి కూలీలు చేసిన పనిలో నాణ్యత లేనట్లు చేసిన పనులపై కొలతలు కూడా అసంపూర్తిగా ఉన్నట్లు నివేదికలో తేలిందన్నారు.

ఈ కార్యక్రమంలో మండలస్పెషల్ ఆఫీసర్ రవీందర్ ఎంపీడీవో నాగోషాద్రిసూర్య, పంచాయతీకార్యదర్శి మహేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కారోబార్ మృతి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



మండలంలోని తిరుమలగిరికి చెందిన మాజీ కారోబార్ కడార్ల లక్ష్మయ్య (64) అనారోగ్యంతో సోమవారం రాత్రి చెందారు. తిరుమలగిరిలో 40 ఏళ్ల కారోబార్‌గా తన సేవలను అందించారు. లక్ష్మయ్య కారోబార్ బాధ్యలతో పాటు పురోహితునిగా ,వాస్తు పండితులుగా పరిసర గ్రామాల్లో అందరికి తలలో నాలుకగా వ్యవహరించారు.

రైతుల అండగా నిలుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

నవతెలంగాణ-నర్మెట్ట

రైతులను ఆదుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందని జనగామ డీసీసీ ఉపాధ్యక్షుడు గంగ నరసింహరెడ్డి అన్నారు. మంగళవారం మండలం కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ ఒడ్డి ఆదేశం మేరకు గండిరామరాం నుండి, నర్సాపురం, తరిగొప్పుల, నర్మెట, మచ్చుపహడ్, ఆంక్షపూర్, బొమ్మాకూరు, వెల్దండ్ల, పొతరం, అమ్మాపురం, కనిలకుంట, సోలిపురం, బొంతగట్టు నాగారం, బొత్తలపర్రే, హన్మంతపూరం, మల్క పేట గ్రామాల్లో కాల్వలు తీసి, నీరును వదిలి రైతులను ఆదుకోవాలని ధృఢ సంకల్పంతో పట్టుదలతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈసమావేశంలో తరిగొప్పుల మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్, నాయకులు చిలువేరు సంపత్, దేవుల పల్లి భాగ్యలక్ష్మి, వాలబోజు శ్రీనివాస్, భానోత్ బాల్ సింగ్, గొల్లపల్లి బాలచందర్ గౌడ్, కోశాదికారి, వాడపల్లి రాజు, కోన్నే ఆంజనేయులు, ప్రజ్ఞాపురం శ్రీధర్,భానోత్ రాములు, హరిలాల్, దొండకాయల కూమార్, ఎర్రవెల్లి పోశయ్య పలుచని రమేష్, ముడికే కుమార్,రామచంద్రం,సంకల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులను, డిఏలను విడుదల చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

ఉద్యోగ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులతో పాటు ఐదు విడతల డిఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిటిఎఫ్ మండల అధ్యక్షుడు చిదురాల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో 2025 క్యాలెండర్‌ను ఇంచార్జి ఎంఈవో పాయం శోభారాణి తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండి.షరీఫ్, వెంకటాచారి,పి.కమలాకర్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, డి.సూర్యప్రకాష్, అశోక్,మెహరున్నిసాబేగం,పద్మజ, ఎస్.విజయేందర్,జి.ప్రణయ్,ఎన్. శ్రీనివాస్‌తోపాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- పాలకుర్తి ఏడిఏ పరశురాం నాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

మొక్కజొన్న పంటను కాపాడుకోవడంలో రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టే విధంగా సూచనలు సలహాలు అందజేయాలని పాలకుర్తి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ ఏఈఓ లను సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో గల రైతు వేదికలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఏఈఓ లతో మండల వ్యవసాయ అధికారి రేపాల శరత్ చంద్రతో కలిసి మాట్లాడారు. రైతులు వ్యవసాయ పంటను అధికంగా సాగు చేశారని తెలిపారు. మొక్కజొన్న పంటపై కాండం తొలిచూప, కత్తెర పురుగు అభివద్ధి బాగా పెరిగిందని తెలిపారు. వాటిని నివారించడంతోపాటు గుడ్డు దశను నివారించేందుకు ఏఈవోలు క్షేత్రస్థాయిలో మొక్కజొన్న పంటలను సందర్శించి పరిశీలించాలని రైతులకు ఎప్పటికప్పుడు అసస్యరక్షణ చర్యల పట్ల సూచనలు ఇవ్వాలని తెలిపారు. పంటలను కాపాడుకునేందుకు రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాధిక, వెంకటేష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో మున్సిపల్ కార్మికుల చేరికలు

నవతెలంగాణ-మహబూబాబాద్



టీఆర్ఎస్‌కేవీ పట్టణ కార్యదర్శి తప్పెట్ల శ్రీకాంత్‌తో పాటు మున్సిపల్ కార్మికులు సీఐటీయూలో చేరినట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట నాగన్న, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు కంపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా నాగన్న, శ్రీనివాస్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఐటీయూ కార్మికుల కోసం చేసే పోరాటలకు ఆకర్షితులై వారు చేరటం జరిగిందని, మున్సిపల్ కార్మికులకు పెడింగ్ వేతనాలు ప్రమోషన్ ఇవ్వాలని పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కోరారు ప్రమాదంలో కార్మికుడు చనిపోతే రూ.10 లక్షల పరిహారం ఇవ్వాలని, ప్రతీ కార్మికునికి బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కార్మికులు చనిపోయినప్పుడు దహన సంస్కార ఖర్చుల కింద రూ.30 వేలుఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు పార్నంది కృష్ణ దాసరి మనోహర్, పూచ్చకాయల లక్ష్మి, పల్లె ముత్తయ్య, ఆవుల వీరన్న, సైదులు, కె.జయసుధ పి.పవన్ ఎలంద్ర సుజాతలు చేరారు.

ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలి









- పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి
- ఎంపీ, ఎమ్మెల్యే స్పందించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
- మున్సిపల్ ఆఫీసు ఎదుట మహాధర్నా

నవతెలంగాణ మహబూబాబాద్

జిల్లా వ్యాప్తంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, నిజమైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, ప్రతి గుడిసెకు ఇంటి నెంబర్ ఇవ్వాలని, మానుకోట పట్టణ సమస్యల సంగతి ఏంటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ ప్రశ్నించారు మంగళవారం మహబూబాబాద్‌లో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను, స్థానిక సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ ఆఫీస్ ఎదుట మహా ధర్నా నిర్వహించారు మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌కు వినతిపత్రం సమర్పించారు ఈసందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 8వ తేదీ నుండి 20వ తేదీ వరకు 12 రోజులపాటు 36 వార్డులలో 36 దళాలు వేసుకొని ఇంటింటికి సీపీఐ(ఎం)య సమస్యల అధ్యయనం చేయడం జరిగిందని, ప్రజల స్పందన బాగా ఉందని, ఇచ్చిన హామీలు ఏవీ కూడా పూర్తిగా అమలు కావడం లేదని, స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపాలిటీ అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నటువంటి సమస్యలు. మహబూబాబాద్ పట్టణంలో చిరు వ్యాపారులు, పేదలు రోడ్ల పక్కన నేల మీద పండ్లు, కూరగాయలు లాంటి చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్నారని, వీరికి తొర్రూరు బస్టాండ్ స్థలము ఓసి క్లబ్ స్థలాన్ని కేటాయించి స్ట్రీట్ వెండర్ జోన్స్ గా అభివృద్ధి పరచాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఎస్సీ, ఎస్టీల గృహ నిర్మాణానికి రూ.6 లక్షలు ఇతరులకు రూ.5లక్షలు ఇస్తానని నేటికి ఇవ్వలేదన్నారు. ప్రజలు ఎంతో ఆశతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించిందని, కాంగ్రెస్ ప్రభుత్వ మాత్రం ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా ఉగాది, దసరా, సంక్రాంతి, అంటూ కాలయాపన చేస్తుందని విమర్శించారు.లేనిఎడల ఎద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి బానోతు సీతారాంనాయక్, వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు, పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమానాయక్, చీపిరి యాకయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న, చాగంటి భాగ్యమ్మ బానోతు వెంకన్న, నక్క సైదులు, ఏరియా కమిటీ సభ్యులు యమగాని వెంకన్న, తోట శ్రీనివాస్, ఎస్‌కే తజ్జూ,బేతమల్ల విజయ, మందుల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు:

ప్రజా పాలనలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ (ఎం) పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ శ్రీనివాస్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎండీ.యాకుబ్, నాయకులు సోమిరెడ్డి, సాయిమల్లు, మార్క సాంబయ్య, జమ్ముల శ్రీను, దొమ్మటి సోమయ్య, గంగినేని యాకయ్య శ్రీను, భాస్కర్ ,ఎల్లయ్య తదితరులు పాల్గున్నారు.

మరిపెడ

ప్రజా సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన ఆరుగ్యారంటీలు పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం)మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈధర్నాకు మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ అధ్యక్షత వహించగా అలువాల వీరయ్య పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల కంటే ముందు ఆర్ గ్యారంటీలను అమలు చేస్తామని వాగ్దానాలతో అధికారులకు వచ్చిందని, ఉచిత బస్సు మినహా అంతంతమాత్రంగానే ఉన్నాయన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, లేనిఎడల జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వీరయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ నాయకులు జిన్న లచ్చన్న, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, కొండ ఉప్పలయ్య, దొంతు మమత, నాయకులు షరీఫ్, అల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర వెంకన్న, పాల్వాయి దుర్గయ్య ఎల్లమ్మ వివిధ గ్రామాల నుండి వ్యక్తిగత దరఖాస్తులతో ప్రజలు పాల్గొన్నారు.

విచారణ చేపట్టి పట్టాలిస్తాం

తహసిల్దార్ డి.సైదులు

మండలంలో తాళ్లఊకల్, వీరారం, ఉల్లెపల్లి గ్రామాలలో భూములు ఉన్న లబ్ధిదారులకు సర్వే చేసి భూమి ఎక్కడున్నా పట్టాలిస్తామని మరిపెడ తహసిల్దార్ డి.సైదులు అన్నారు. సీపీఐ(ఎం) పిలుపులో భాగంగా మంగళవారం చేపట్టిన ధర్నా దగ్గరికు ఆయన వచ్చి నిర్వాసితులకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో అసెంబ్లీలో భూభారతి పథకాన్ని తీసుకొచ్చిందని ఆ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ఎవరుంటారో వారికి ఖచ్చితంగా భూమిని చూపించి పట్టాలిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అంతేగాక మీరు ఇచ్చిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోతానని తెలిపారు.

కురవి

ప్రజా పాలనలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఎన్నికల సందర్భంగా హామీనిచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, ఇతర ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కురవి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం తహసీల్దార్ సునీల్ కుమార్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సీపీఐ(ఎం) ప్రతినిధి వర్గం అందజేశారు. ఈధర్నాను ఉద్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారం కోసం ఎన్నో ఉచిత హామీలు ఇచ్చి వాటి పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, గ్యారెంటీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత కొన్ని హామీలను పరిమితుల మేరకే అమలు చేసిందని, అవి కూడా అందరికీ అందే పరిస్థితిలో లేవని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి మలేడి కోటయ్య, నల్లపు సుధాకర్, కడియం సత్యం, పిట్టల వెంకన్న, నాలం వెంకన్న, పోతుగంటి మల్లయ్య, గంధసిరి శ్రీనివాస్, కట్ల కృష్ణయ్య, రాయల మనోహర్, జక్కుల మల్లయ్య, మాలోతు కిషన్ నాయక్, దుస్సా వెంకన్న, కొండ బత్తుల వెంకన్న, కొమ్ము మల్లయ్య, గొల్లపల్లి కృష్ణ, యాతం శ్రీనివాస్, అనిల్, వీరేందర్, ప్రజలు తదితరులు పాల్గున్నారు.

సబ్బండ వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి
- ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూర్ పట్టణంలోని గాంధీ సెంటర్‌లో పాలకుర్తి ఎమ్మెల్య యశస్వినీరెడ్డి ముఖ్యమంత్రి ప్రకటనకు స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో పెద్దఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు. ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి కి ప్రజలు పెద్దఎత్తున జేజేలు కొడుతున్నారు.తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన పట్ల ప్రజలు సంతోషంతో సంబరాలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా రైతు భరోసా పథకం, రేషన్ కార్డుల విషయంలో ప్రకటించిన నిర్ణయాలకు రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ సీఎం నిర్ణయాలు రాష్ట్రంలో సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం సాధనకు దోహదం చేస్తాయని వారు అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి ప్రకటన ప్రజల హృదయాలను గెలుచుకుందని, రైతులు, నిరుపేద కుటుంబాలు ఈపథకాల అమలు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ, మండల ప్రజాప్రతినిధులు, మండల మహిళా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి




- జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్
- జీఎంపీఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-తొర్రూరు

గొల్ల కురుమలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆర్థికంగా, రాజకీయంగా అన్ని రంగాలలో గొల్ల కురుమలు ముందుండాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ అన్నారు. మంగళవారం తొర్రూర్ మండల కేంద్రం ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో సంఘం మండల గౌరవ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకన్న అధ్యక్షతన గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం (జీఎంపీఎస్)- 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమలను విస్మరించకుండా ప్రోత్సాహం అందిస్తూ గొల్ల కురుమలు ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలని వారు కోరారు. గొల్లకురుమలు ఉద్యోగ, వ్యాపార రంగాలతోపాటు రాజకీయంగా కూడా చాలా వెనుకబడి ఉన్నారని, రానున్న రోజుల్లో గొల్ల కురుమలు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో శ్రీరామ్ ఫైనాన్స్ మేనేజర్ నరసయ్య, సీనియర్ అడ్వకేట్ బొల్లం వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి ఎద్దు ఐలయ్య, చేను రామకృష్ణ, సర్వి నాగరాజు, బసనబోయిన మహేష్, వల్లపు అశోక్, జమ్ముల శ్రీను, బొల్లు మురళీ, బొమ్మరబోయిన రాజేష్, గజ్జి యాకయ్య, నాగలబోయిన అశోక్, సూరిబాబు, కుమార్, నూకల మనీ, చందు మల్లయ్య, సర్వే రవి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం:



మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ బయ్యారం మండల శాఖ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి టీఎస్ యూటీఎఫ్ నూతన క్యాలెండర్ ను మంగళవారం మండల విద్యాధికారి దేవేంద్ర చారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ ఇయర్‌లో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా విద్యా సంవత్సరం విజయవంతం కావాలని ఆశిస్తూ మండలంలోని విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించాలని ఉపాధ్యాయులను కోరారు. టీఎస్ యూటీఎఫ్ నిబద్ధత గల సంఘమని అధ్యయనం, అధ్యాపనం సామాజిక స్పృహ కలిగిన సంఘమని కొనియాడారు. ఈకార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షులు జి. బాలునాయక్, ప్రధాన కార్యదర్శి గంగావత్ వెంకన్న, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి జి.బద్రు, రిటైర్డ్ టీచర్ స్కూల్ అసిస్టెంట్ బసవ వెంకటేశ్వర్లు, సాధ్విమణి, అరుణా బాయి, ఉప్పల శ్రీనివాసులు, సురేష్, జి. కాంతారావు, తులసీదాస్, వీరు, భాస్కర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై కార్మికుల నిరవధిక నిరాహార దీక్ష విరమణ

- వామపక్ష నాయకుల వెల్లడి

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 1వ తేదీ నుండి మొదలుపెట్టిన సివిల్ సప్లై హమాలీ కార్మికుల నిర్వధిక సమ్మెను మంగళవారం పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి హామీ మేరకు విరమిస్తున్నట్లు వామపక్ష పార్టీల నాయకులు సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, సీపీఐఎంఎల్ మాస్ లైన్ నాయకులు కొత్తపల్లి రవి, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఓమ భిక్షపతిలు వెల్లడించారు. మంగళవారం దీక్షా శిబిరం వద్ద వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులు ఎగుమతి, దిగుమతి పెంపుదల కోసం చేస్తున్న సమ్మెకు ఎట్టకేలకు ప్రభుత్వం దిగివచ్చి, ఎగుమతి, దిగుమతి రేట్లను సవరిస్తామని ఖచ్చితంగా హామీ ఇచ్చిన పిదప సమ్మెను విరమించారు. ఈకార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గణపురం లక్ష్మణ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి పేర బోయిన కిరణ్, హమాలీ నాయకులు పల్లె సైదులు, వెలిశాల ప్రభాకర్, బొల్లు శ్రీను, బొమ్మెరబోయిన లింగయ్య, కత్తుల కుమార్, పనికిర రమేష్, జమ్ముల వెంకటమల్లు, నల్లగంటి ఐలయ్య, పులగూర రమేష్, తదితరులు పాల్గొన్నారు.




హమాలీ కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ

- సమ్మె తాత్కాలికంగా వాయిదా

నవతెలంగాణ-గార్ల:

సివిల్ సప్లై హమాలీ, జీసీసీ హమాలీ కార్మికులకు ప్రభుత్వం పెంచిన ఎగుమతి, దిగుమతి ధరలను వెంటనే అమలు చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుక వెళ్తామని సివిల్ సప్లై కార్పొరేషన్ శాఖామంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమింపచేస్తున్నట్లు హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అంబటి వీరాస్వామి, సీఐటీయూ మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్‌లు తెలిపారు. సివిల్ సప్లై, జీసీసీ హమాలీ శాఖల రాష్ట్ర జేఏసీ పిలుపులో భాగంగా చేపడుతున్న రాష్ట్ర వ్యాప్త మంగళవారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక సివిల్ సప్లై గోడాన్ వద్ద హమాలీ కార్మికులు చేపట్టిన ఆందోళన సందర్భంగా సంబంధిత శాఖ అధికారి సమ్మెను విరమించి సరుకు దిగుమతి చేయాలని హమాలీలను స్థానిక పోలీసు సిబ్బంది తో కలిసి సరుకు దిగుమతి చేయాలని కోరారు. కాని హమాలీ కార్మికులు సమ్మె డిమాండ్‌లు పరిష్కరించేంత వరకు సమ్మె విరమించేది లేదని సమ్మెలో పాల్గొన్నారు. కాగా పోలీస్ అధికారులు సమ్మె శిబిరానికి వచ్చి హమాలీ లకునచ్చ చెప్పేందుకు రాగా పట్టణం లోని పలు మిల్లులు, నిత్యావసర వస్తువులు సరుకు దిగుమతి చేసే హమాలీ, డైలీవైజ్ కార్మికులు సివిల్ సప్లై హమాలీ కార్మికులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని జేఏసీ రాష్ట్ర నాయకులు కలిసి వినతి పత్రాన్ని ఇవ్వగా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇవ్వ గా సమ్మెను తాత్కలికంగా వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. హామీలను అమలు చేయకుంటే మరలా సమ్మె చేస్తామన్నారు. అన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు వి.ఇస్తారి, సర్వయ్య, రమేష్, లక్ష్మీ ముత్తయ్య, సునీల్, మల్లయ్య, సర్వన్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

మిరపతోట పరిశీలన..



నవతెలంగాణ-గార్ల:

మండలంలోని మిరప పంటలో కల్తీ జరిగాయని మిర్చి విత్తనాలపై రైతు చేసిన పిర్యాదు మేరకు సంబంధిత రైతుకు చెందిన మిరప తోటను శాస్త్రవేత్తలు, వ్యవసాయ ఉద్యాన అధికారులు క్షేత్రస్థాయిలో మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా మహబూబాబాద్ డివిజన్ ఎడీఏ ఎ.శ్రీనివాస్‌రావు, మిర్చి పంట ప్రధాన శాస్త్రవేత్త ఇ.రాంబాబులు మాట్లాడుతూ ఫిర్యాదు చేసిన రైతుల మొక్కల సంఖ్యను, నర్సరీ వేసిన తేదీ, ఎరువుల యాజమాన్యం, క్రిమిసంహారక మందుల వివరాలు రైతుల నుండి సేకరించారు. విత్తనాల యొక్క బిల్లులు, లాట్ నెంబర్‌లు క్షుణ్ణంగా పరిశీలించి మొక్కల యొక్క జన్యు స్వచ్ఛతను ఉన్నతధికారులకు నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈపరిశీలనలో మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు, ఉద్యాన అధికారిణి శాంతి ప్రియా, కంపెనీ బ్రీడర్ శ్రీధర్‌లు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాడేది నవ తెలంగాణ పత్రిక

- క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బయ్యారం:

ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతరం నవ తెలంగాణ దినపత్రిక పోరాడుతుందని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మండా రాజన్న, పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధులు అన్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన నవతెలంగాణ-2025 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నవతెలంగాణ పత్రికకు మంచి ఆదరణ లభించాలని, నేటి పోటీ ప్రపంచంలో మిగతా పత్రికల కంటే ధీటుగా ఎదగాలని ఆకాంక్షించారు. పత్రికలు నిజాలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావాలని, అందులో నవ తెలంగాణ పాత్ర ప్రత్యేకమైనదన్నారు. ప్రజలకు, పాలకులకు వారధిగా పనిచేసి ప్రజా సమస్యలు తీర్చేందుకు కృషి చేయాలన్నారు. ఎలాంటి అవరోధాలు, ఇబ్బందులు రాకుండా ప్రజలందరూ నూతన సంవత్సరంలో సుఖసంతోషాలతో ఉండాలని, అలాగే నాయకులకు, అధికారులకు, ప్రజలకు, పత్రిక యాజమాన్యానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు పెంటయ్య, పురుషోత్తం, సోమిరెడ్డి, అప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

వైకుంఠధామం పనులు త్వరగా పూర్తి చేయాలి

- మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు శనిగపురం గ్రామంలో చేపడుతున్న వైకుంఠధామం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయా లని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, డీఈ ఉపేందర్ వైకుంఠధామ పనులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ బానోతు హరిసింగ్, మార్నేని రఘు డౌలాగర్ శంకర్ సానిటరీ ఇన్స్ పెక్టర్ కరుణాకర్, కుమారస్వామిలు ఉన్నారు.

రోడ్డు విస్తరణకు సహకరించండి

- చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణంలోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేందుకు స్థానిక ప్రజలు సహక రించాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పా ల్వాయి రామ్మోహన్ రెడ్డి కోరారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు విస్త రణకు మార్కింగ్ చేసి ప్రజలతో మాట్లాడారు. రోడ్డు విస్తరణ ప్రజలకు స్థానిక ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో డీఈ ఉపేందర్, టీపీవో తారక్ సాయిరాం నాయకులు, మార్నేని రఘు, డౌలాగర్ శంకర్ , ఏఈ కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షునిగా సత్యనారాయణ ఎన్నిక

- ఘన సన్మానం..



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారథి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షునిగా కంబాలపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో జిల్లా సాంస్కృతిక సారథి కళాకారులు, సభ్యుల మధ్య ఈఎన్నిక జరిగింది. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టేఅన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడం జరుగుతుందని, సాంస్కృతిక సారథి కళాకారుల సంక్షేమం కోసం పనిచేయడం జరుగుతుందని, నిత్యం అందుబాటులో ఉంటూ ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక అనంతరం నూతన జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ ను డీపీఆర్‌వో పి.రాజేంద్రప్రసాద్, సాంస్కృతిక సారథి సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కళాకారులు కొమురే వెంకన్న, గిద్దె రాంనరసయ్య, మెరుగు రవీందర్ గౌడ్, మునికుంట్ల ఐలేష్, బండ వెంకన్న, జిన్నా ఉప్పరి సురేష్, బక్కి యాది, దేశెట్టి ప్రవీణ్, కందుకూరి అనిల్, దర్శనం యుగంధర్, ఆరేపల్లి నరేష్, పాష, సట్ల అంజలి, డాంగి రోజా, వజ్జ రాజ్యలక్ష్మి, పోతు అశ్విని, చెడుపాక కవిత, ఈసం సింధుజా, కోదుమూరి కీర్తి తదితరులు పాల్గొన్నారు.

టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల:

విద్యారంగంలో ఉపాధ్యాయ సమస్యలపై అనునిత్యం పోరాటాలు చేస్తూ యూటీఎఫ్ ఎప్పుడూ ముందువరుసలో ఉంటుందని సీనియర్ యూటిఎఫ్ నాయకులు పి.సురేష్‌బాబు అన్నారు. టీఎస్ యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్, డైరీలను స్థానిక బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎఈవో మంకిడి వీరభద్రరావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో జాతీయ విద్యా విధానం 2020 విద్య హక్కు చట్టానికి తూట్లు పొడుస్తుందని, ఉపాధ్యాయ హక్కులను ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మాచర్ల సుందర్‌కుమార్, ఎస్ కె.షరీఫ్, ఎఎస్సై ఎస్‌కే.నూరుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.షరీఫ్, హెడ్‌కానిస్టేబుల్ వి.జయరాజ్, యూటీఎఫ్ మండల నాయకులు అబ్దుల్లా, పీఎన్ స్వామి, మధు, దేవేంద్రరెడ్డి, ఫయాజ్, రజని, రాంబాబు, మంజుల, అశ్విని తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 6
జయశంకర్ భూపాలపల్లి-ములుగు
బుధవారం జనవరి 08, 2025

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-మల్హర్‌రావు



పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కొయ్యూరు ఎస్సై నరేశ్ కథనం ప్రకారం గ్రామానికి చెందిన సాయికుమార్(23) ట్రాక్టర్ డ్రైవర్‌గా రోజువారీ కూలీగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో సాయికుమార్ మద్యానికి అలవాటు పడ్డాడు. ఇటీవల పని దొరకకపోవడంతో తాగేందుకు డబ్బులు లేక మనోవేదనకు గురై సోమవారం పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు చికిత్స కోసం 108 వాహనం ద్వారా భూపాలపల్లి వందపడకల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్టు నిర్ధారించారు. మృతుడి తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసిన జాగృతి జిల్లా అధ్యక్షురాలు పుర్రి స్వరూప

నవతెలంగాణ-తాడ్వాయి



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మంగళవారం ములుగు జిల్లా జాగృతి అధ్యక్షురాలు పుర్రి స్వరూప మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు పొందారు. తాను ఎంతో ఆరాధించే అభిమానించే జననాయకుడు కేసీఆర్‌ని కలిసి ఆయన దీవెనలు పొందడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయాలని, మళ్లీ తెలంగాణ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు.



విజేతలకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలో కాటారం సబ్ డివిజన్ ట్రస్మా ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించారు. మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన రైజింగ్ స్టార్ పాఠశాల విద్యార్థులు సబ్ - జూనియర్ కబడ్డీలో మొదటి స్థానంలో నిలువగా కాటారంలో నిర్వహించిన ప్రోగ్రాంలో మంగళవారం మంత్రి డి శ్రీధర్ బాబు చేతుల మీదగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మంజులరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'దేవి విద్యోదయ' విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ట్రస్మా కాటారం డివిజన్ ఏరియా ఆధ్వర్యంలో ఐదు మండలాల కాటారం డివిజన్‌స్థాయి ఆటలపోటీలు నిర్వహించిన కబడ్డీ, ఖోఖో పోటీలలో 19 ప్రయివేటు పాఠశాలలు పాల్గొన్నాయి. మండలంలోని దేవి విద్యోదయ విద్యాలయం కొయ్యూర్ పాఠశాల విద్యార్థులు రెండు బహుమతులు గెలుపొందారు. బాలికల జూనియర్ విభాగం నుండి రితికే, అనూష సాత్విక, రిషిత, దినేషు నవనశ్రీ, అంజనిప్రియ, దీక్ష మొదటి బహుమతి గెలుపొందారు. ఖోఖో బాలుర విభాగంలో రిషి, సన్ని, యశ్వంత్ లక్ష్మణ్, సాయి హర్ వర్ధన్, అర్పిల్ వత్స, శ్రీచరణ్ రాణి, కృష్ణచరణ్ ద్వితీయ బహుమతి గెలుపొందారు. పాఠశాలకు బహుమతులు రావడం పట్ల కరస్పాండెంట్ కె రాజు, ఉపాధ్యాయుల హర్షం వ్యక్తంచేశారు. విజేతలకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బహుమతులు అందజేశారు.



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ, ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్, రైతు భరోసా లాంటి కార్యక్రమాలు చేపట్టినందుకు పాలాభిషేకం చేస్తున్నట్టు వారు తెలిపారు. అనంతరం బాణ సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. గణపురం మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతు నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన బొమ్మ వీరమ్మ ఇటీవల గుండెపోటుతో మృతిచెందింది. వీరమ్మ భర్త బొమ్మ మల్లారెడ్డి, వారి కుటుంబ సభ్యులను మంగళవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పరామర్శించారు. పుట్ట మధుకర్ వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇ. తా జోర్డిన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యుడు అయూబ్‌ఖాన్, మాజీ సర్పంచులు శనిగరం రమేష్, సిద్ది లింగమూర్తి, తదితరులు ఉన్నారు.



సివిల్ సప్లై హమాలీల వంటావార్పు

నవతెలంగాణ-చిట్యాల

పెరిగిన ధరలకు అనుగుణంగా సివిల్ సప్లై హమాలీరేట్ల జీఓను విడుదల చేయాలని సివిల్ సప్లై హమాలీ మేస్త్రీ సంగెమ్మల సురేష్ అన్నారు. చిట్యాల సివిల్ సప్లై హమాలీ ఆధ్వర్యంలో మంగళవారం వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘం నాయకులు మాట్లాడుతూ గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలీ కార్మికుల రేట్ల జీవో వెంటనే విడుదల చేయాలన్నారు. కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సివిల్ సప్లయిస్ హమాలీ కార్మికులు గుర్రపు నర్సయ్య, కయ్యూరి కుమార్, దాసరపు సాంబయ్య, శీలపాక నాగరాజు, కయ్యూరి శ్రీనివాస్, బందారి మధు, జన్ను సమ్మన్, ములుగూరి ఐలయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోటగుళ్లలో స్వచ్ఛభారత్

నవతెలంగాణ-గణపురం

వివేకానందుని జయంతిని పురస్కరించుకుని అఖిలభారత విద్యార్థి పరిషత్ గణపురం మండలశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాకతీయుల కలక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. దీంతో విశ్వభారతి మండల్ మోడల్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గండ్ర సాంబరాజు మాట్లాడుతూ వివేకానందుని ఆశయ సాధన కోసం ఈకార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. యువకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.

గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తిలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం దాన కిషోర్

నవతెలంగాణ - ములుగు



గవర్నర్ దత్తత తీసుకున్న కొండపర్తి గ్రామంలోని అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, పూర్తయిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించాలని గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎం దాన కిషోర్ అన్నారు. మంగళవారం రాజ్ భవన్ నుండి గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల కు సంబంధించిన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ దివాకర పాల్గొన్నారు. దాన కిషోర్ మాట్లాడుతూ గవర్నర్ దత్తత తీసుకున్న గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడారు. తాడ్వాయి మండలం కొండపర్తిలో చేపట్టిన అభివృద్ధి పనులపై వివరించారు. ఉన్నత శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో నూతన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని అన్నారు. పలు కంపెనీలు చెందిన సిబ్బంది నాణ్యమైన విద్య అందించడానికి సహకరిస్తున్నారని తెలిపారు. కొండపర్తి గ్రామంలో పాఠశాల భవన నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయని అన్నారు. ఈ నెల 28వ తేదీలోగా సివిల్ పనులు పూర్తి చేసి సంబంధిత కాంట్రాక్టర్ భవనాన్ని అప్పగించనున్నారని అన్నారు. అదే గ్రామంలో రెడ్‌కో స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎల్ఈడి బల్బులు అమర్చుతున్నట్టు వివరించారు. జిల్లాలో చేపట్టిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వివిధ శాఖ అధికారుల సమన్వయంతో సకాలంలో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ టెస్టులు పూర్తి చేయాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాలరావు

నవతెలంగాణ - ములుగు



అసంక్రమిక వ్యాధులు హైపర్ టెన్షన్, షుగర్ స్క్రీనింగ్ టెస్టులను పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు "ఆశా డే" సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం మీటింగ్ హాల్‌లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. గోపాలరావు హాజరై మాట్లాడుతూ తల్లి ఆరోగ్యం, పోషకాహారం, అసంక్రమిక వ్యాధుల నియంత్రణ కార్యక్రమం, శిశు ఆరోగ్యం, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, టీబీ నియంత్రణ మొదలగు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లక్ష్యాలను 100 శాతం సాధించాలని వివరించారు. గర్భిణుల నమోదు, వారి సంఖ్యను పెంచి, రక్తహీనత తో బాధపడుతున్న గర్భిణులను గుర్తించి, వారికి ప్రత్యేక వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ దావాఖానాలో ప్రసూతి జరిగేటట్టు ఆశా కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు. టీబీ నియంత్రణలో ఆశా కార్యకర్తలు ప్రతినెల 10 తెమడ పరీక్షలు చేయించి టీబీ బాధితులకు మందులు అందించాలని అన్నారు. టీబీ వ్యాప్తిని అరికట్టాలని ఆశా కార్యకర్తలకు తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యత, తదితర అంశాలపై జిల్లా శిశు సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రణధీర్ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు ప్రసాద్ నాగ అనిల్, ఇన్నారి డెమో సంపత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ, సంపదరావు ఎంహెచ్ ఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ సురేష్ బాబు, హెల్త్ ఎడ్యుకేషన్ అరుణ కుమారి, హెల్త్ సూపర్‌వైజర్ దేవేందర్, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ఒకే తరగతి గదిలో ఐదు క్లాసులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని అన్‌సాన్‌పల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాదాపు 30మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు ఉన్నారు. అయితే సోమవారం ముగ్గురు ఉపాధ్యాయుల్లో ఒక్కరూ మాత్రం హాజరయ్యారు. పాఠశాలలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులు ఒకే తరగతిలో కూర్చోబెట్టి విద్యలకు హాజరైన ఉపాధ్యాయుడు బోధిస్తున్నారు. మిగతా ఇద్దరు ఉపాధ్యాయులు ఒకరు లీవ్ లో ఉండగా మరొక్కరూ ఎమ్మార్సీ కార్యాలయ పనిపై వెళ్లినట్టుగా హాజరైన ఉపాధ్యాయుడు తెలిపారు. ఇలా అన్ని తరగతులకు సంబంధించిన విద్యార్థులు ఒకే తరగతి గదిలో పాఠాలు చదవడంపై విద్యార్థులకు బోధన ఎలా అర్థమవుతుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

హరిత సంకల్పం హరి!

వృధాగా పడేసిన పాలిథిన్ మట్టి సంచులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్రంలో అడవుల శాతం పెంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణ, గ్రామాల్లో పచ్చదనం కోసం ప్రభుత్వం వనమహోత్సవ కార్యక్రమం లక్షలు వెచ్చించి హరితహారం కార్యక్రమాన్ని చేపడుతుంది విషయం తెలిసిందే. గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కల పెంపకం చేపడుతుంది. ఈ నేపధ్యంలో మం డలంలోని నాచారం గ్రామంలో మొక్కలు పెంచడానికి వేలాది పాలిథిన్ కవర్లలో మట్టి నింపి వ దాగా పడవేసిన పరిస్థితి గ్రామంలో శ్మశాన వాటిక వద్ద ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కనిపించింది. దీంతో హరిత సంకల్పం ఆదిలోనే హరి అన్నట్టుగా తయారైంది. సంబంధించిన అధికారులు నర్సరీలపై పర్యవేక్షణ లేకపోవడంతో ఇలా లక్షల ప్రభుత్వ దుర్వినియోగం అవుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధించిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి ఇలా వృధాగా పాలిథిన్ మట్టి సంచులు పడవేసిన వారిపై చర్యలు తీసుకొని ప్రజాసొమ్మును కాపాడాలని పలువురు కోరుతున్నారు.

సమయ పాలన పాటించని

పల్లె దవాఖాన సిబ్బంది !

పట్టించుకోని వైద్యాధికారులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ప్రభుత్వం పల్లె ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రతిష్టాత్మకంగా పల్లెల్లో ఏర్పాటు చేసిన పల్లె దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలపై మండల వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో వైద్య సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సమయపాలన పాటించడం లేదు. ఫలితంగా గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందని ద్రాక్షలాగా మారింది. ఇందుకు నిదర్శనమే మం డలంలోని అన్‌సాన్‌పల్లి గ్రామంలో జీపీ కార్యాలయం ప్రక్కనున్న పల్లెదవాఖాన కార్యాలయానికి సోమవారం తాళం వేయడమే. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పర్యవేక్షణ చేసి, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ముగుగు కాలువను శుభ్రపర్చండి...

తసర్ కాలనీవాసుల మొర

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ గ్రామపంచాయతీ పరిధిలో తసర్ కాలనీలో లిక్కి శ్రీనివాస్ ఇంటి నుండి మురికి కాలువ నిండి దోమలు, ఈగలకు నిలయంగా మారింది. దీంతో తాము జ్వరాలతో బాధపడుతున్నామని, వెంటనే మురికి కాలువను శుభ్రపరచాలని సంబంధిత గ్రామపంచాయతీ అధికారులను కాలనీవాసులు కోరు తున్నారు. ఈ కాలనీలో గతంలో రోడ్డు ఇన్నపటికీ మళ్లీ రోడ్డు వేయడంతో మురుగు కాలువ కిందికి అయి ఇండ్లలోకి నీరు వస్తున్నట్టు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు మురుగు కాల్వను శుభ్రపరచాలని కోరుతున్నారు.



9విడతలుగా ఉచిత కంటి శిబిరాలు

నవతెలంగాణ - ములుగు

భూక్య జంపన్న ట్రస్ట్ ఆధ్వర్యంలో 9 విడతలుగా నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో ఇప్పటివరకు 6000 పైచిలుకు నిరుపేద ప్రజలు బీపీ షుగర్, వివిధ పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో భాగంగా 900 పైచిలుకు నిరుపేద కుటుంబాల ప్రజలకు ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడం జరిగింది. మంగళవారం తొమ్మిదో విడతలో 36మంది నిరుపేద కుటుంబాలకు కంటి ఆపరేషన్ చేయించి వారితో ట్రస్ట్ జంపన్న బస్సు ప్రయాణం చేసి వారి యోగక్షేమాలు తెలుసుకొని పలు జాగ్రత్తలు వివరించారు. ఇదే కంటి ఆపరేషన్ వివిధ హాస్పిటల్‌లో నిరుపేద కుటుంబాలు చేయించుకుంటే ఒక్కొక్కరికి రూ.30 వేల నుండి 40 వేల రూపాయలు వరకు ఖర్చు వస్తుందన్నారు. కానీ, తాము ఎలాంటి ఖర్చు లేకుండా భోజనసదుపాయంతో పాటు ఉచిత కంటి ఆపరేషన్ చేయిస్తున్నామన్నారు.

టీటీయూ జిల్లాశాఖ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ టీచర్స్ యూనియన్(టీటీయు) ములుగు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ సర్వర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోరగట్ల రవీందర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఎ.సారంగపాణి, ఏటూరునాగారం మండల అధ్యక్షులు పర్వతాల భిక్షపతి, వాజేడు మండల అధ్యక్షులు పోశెట్టి రామారావు,కన్నాయి గూడెం మండల అధ్యక్షులు పర్వతాల సతీష్ కుమార్, వెంకటాపురం (నూగు రు) మండల అధ్యక్షులు ఆర్ నర్సింహాస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ జిల్లా క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - ములుగు

స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్టీయు)-2025 జిల్లా క్యాలెండర్‌ను ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని మంగళవారం ఆవిష్కరించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని అన్నారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని , పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ ములుగు జిల్లా అధ్యక్షులు శిరప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎర్ర మధుసూదన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోలం క్రిష్ణయ్య , ఏసీజీఈ అప్పని జయదేవ్, సెక్టోరియల్ అధికారులు గుల్లపెల్లి సాంబయ్య, అర్షం రాజు, జి రమాదేవి, సైతం శ్రీనివాస్ రెడ్డి, డీసీఈబీ సహాయ కార్యదర్శి యాసం విక్రమ్, ఆడిటర్ మనోహర్ రావు, డీఈఓ కార్యాలయ సిబ్బంది దిలీప్, శివ, మల్లికార్జున్, ములుగు మండల అధ్యక్షులు మహ్మద్ హమీద్, ప్రధాన కార్యదర్శి డేగల రమేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆజ్మీర దశరథ్, గూడ్ కవన్ సింగ్, వంక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాముత్తారం

మహాముత్తారం మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ డైరీ, క్యాలెండర్‌ను తాసిల్దార్ శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస రావు, మండల విద్యాశాఖ అధికారి సంజీవ రెడ్డి, స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు లావుడియా ప్రకాష్ ఆవిష్కరించారు. డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇట్యాల తిరుపతి హాజరై మండల బాధ్యులను పరిచయం చేస్తూ పాఠశాలల సమస్యలను మండలాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడారు. మారుమూల ప్రాంతంలో పాఠశాలకు హాజరుకాని విద్యార్థులను హాజరు అయ్యేటట్టు చూడాలని, ఆ బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఇందుకు తాము కూడా సహకరిస్తామన్నారు. మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టుకోవాలని అన్నారు. మండల విద్యాశాఖ అధికారి పాశం సంజీవరెడ్డి మాట్లాడుతూ డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ సభ్యులంతా సమాజ మార్పుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు జాటోత్ రామ్ సింగ్, ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు హట్కర్ దేవ్ సింగ్, ప్రభాకర్, రత్నకుమారి, అలం మల్లేష్, ఉపాధ్యాయులు మంజుల, రాజేంద్రన్, భాస్కర్, భాగ్యవతి, విజయ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను నియమించాలి

ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ

నవతెలంగాణ - తాడ్వాయి

మండలంలోని ఊరట్టం గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తూరు (జంపంగవాయి) గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవితేజ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తూరు ప్రాథమిక (ప్రైమరీ) పాఠశాలలను సందర్శించి పరిశీలించారు. అనంతరం పాఠశాల సమస్యలపై మండల విద్యాశాఖ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తూరు(జంపంగ వాయి) గ్రామంలో విద్యార్థులు 30మంది ఉంటే ఒక్కరే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఒకే ఉపాధ్యాయుడు అన్ని సబ్జెక్టులు చెప్పాలంటే సాధ్యం కాని, ఉపాధ్యాయులు లేకపోతే పేద మధ్య తరగతి విద్యార్థులు ఎలా చదువుకుంటారని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు స్పందించి ఉపాధ్యాయుల నియామకం చేకుంటే పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బాలు, శివ, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య

తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఛత్తీస్‌ఘడ్ జర్నలిస్టు ముకేశ్ చంద్రకర్ హత్య పిరికిపంద చర్య అని, దోషులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, జయశంకర్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పీ రమేష్ లు యూనియన్ తరుపున డిమాండ్ చేశారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. వాస్తవాలను వెలికి తీసే జర్నలిస్టులను హత్యలతో,భౌతిక దాడులతో భయభ్రాంతులకు గురి చేయాలనుకోవడం అవివేకమే అవుతుందన్నారు. ఈ దారుణ హత్య వ్యవహారంలో విచారణను వేగవంతం చేసేందుకు కాలపరిమితి విధించాలని, హంతకులను చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు జర్నలిస్టుల భద్రత కోసం ప్రత్యేక చట్టం అంశాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చంద్రకర్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

తాత్కాలిక విరామం మాత్రమే

నవతెలంగాణ - ములుగు

సమగ్ర శిక్షా ఉద్యోగులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో నిరవధిక సమ్మెకు తాత్కాలిక విరామం చేస్తామని జేఏసీ నాయకులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్షా ఉద్యోగుల 28 రోజులుగా నిరవధిక సమ్మె చేపట్టిన విషయం విదితమే. సోమవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో, స్టేట్ ప్రాజెక్టు అధికారితో చర్చలు జరపారని, తమ డిమాండ్లను నెరవేరుస్తామని ఇచ్చిన హామీ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో నిరవధిక సమ్మె తాత్కాలికంగా విరమిస్తున్నామని, డిమాండ్లు పరిష్కరించకుంటే తిరిగి సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోడిద కరుణాకర్,మహిళా అధ్యక్షులు జీవన ప్రియ, కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, భూపాల్ రెడ్డి విష్ణు, సహాయ కార్యదర్శులు సుజాత, సమన్వయకర్తలు చిరంజీవి, స్వరూప, రాజేశ్వరి, భరత్, దేవేందర్, కార్యవర్గ సభ్యులు రవి, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనేతరులపై చర్యలు తీసుకోవాలి


ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ

నవతెలంగాణ-మంగపేట

ములుగు ఏజెన్సీలో గిరిజన ఇసుక సొసైటీలపై(సొసైటీ ఇసుక క్వారీలపై) పెత్తనం చేయడానికి గిరిజనేతరులు కుట్రలు పన్నుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆదివాసీ ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మంగపేట మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ కోరారు. మండల కేంద్రమైన మంగపేటలో మంగళవారం పత్రికా విలేకరులతో ఆదినారాయణ మాట్లాడారు. ములుగు ఏజెన్సీలో పేరుకే ఆదివాసీ, గిరిజన సొసైటీలు కాని పెత్తనం మొత్తం గిరిజనేతరులదేనని ఆరోపించారు. రైజింగ్ కాంట్రాక్టర్లు లు కూడా గిరిజనేతరులు కావడంతో వాటిపై పెత్తనం చెలాయిస్తున్నారని అన్నారు. ఇసుకక్వారీలను దక్కించుకోవడం కోసం గిరిజనేతరులు గిరిజనుల మధ్యలో గొడవలు సృష్టిస్తున్నారని అన్నారు. ట్రైబల్ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులకు, ఇసుకక్వారీ నిర్వాహకుడు గ్రామానికి ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వకుండా రాజకీయ అండతో రైజింగ్ కాంట్రాక్టర్లు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు గిరిజనేతరుల ఆగడాలను అడ్డుకుంటే గిరిజన సొసైటీలకు తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో ఆదివాసి ప్రజా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు, ప్రజా సంఘాల నాయకులు తోలెం నరసింహారావు, పొడెం నాగేష్, అన్నబోయిన సమ్మయ్య, నల్లెబోయిన లక్ష్మణ్ రావు, తోలెం సుధాకర్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులు సహకరించాలి : డీటీఓ

నవతెలంగాణ - ములుగు



రోడ్డ భద్రత కార్యక్రమాలకు వాహనదారులు సహకరించాలని ములుగు డిటిఓ శ్రీనివాస్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవం కార్యక్రమం లో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో ములుగు జిల్లా ప్రైవేట్ వెహికల్ ఆటో, టాటా మ్యాజిక్ సభ్యులందరికీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు పలు సూచనలు చేశారు. పరిమితికి మించి వాహనాలు నడిపితే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన అన్ని పేపర్లు ఉండాలని అన్నారు. అధికారుల సూచనలు ఎప్పటికప్పుడు పాటించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా అధ్యక్షులు గంట భగవాన్ రెడ్డి, ములుగు టాటా మ్యాజిక్ అధ్యక్షుడు పోరెడ్డి జైపాలరావు, ఆటో అధ్యక్షుడు ఎండి లాలా, పులి భద్రయ్య, అధికారులు వాహనదారులు పాల్గొన్నారు.



మద్దతు ధర చెల్లింపు చట్టం చేసి అమలు చేయాలి

పీడీపీఎస్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

ఎఐకేఎఫ్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు

నవతెలంగాణ-కాశిబుగ్గ

పీడీపీఎస్‌ను రద్దు చేసి రైతు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లింపు చట్టం చేసి అమలు చేయాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి మోర్తాల చందర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలాంటి చట్టబద్ధత లేకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రైస్ డెఫిషట్ పేమెంట్ స్కీమ్ (పీడీపీఎస్) పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాన్ని మంగళవారం అబ్బనికుంట లోని రైతు భవన్ వద్ద రైతు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాషిపాక రమేష్, కోశాధికారి కూస సంపత్‌కుమార్, నాయకులు బల్బకూరి నర్సయ్య, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

తండ్రికి తలకొరివి పెట్టిన కుమార్తె

శోకసంద్రంలో కుటుంబ సభ్యులు

నవతెలంగాణ - చెన్నారావుపేట

తండ్రికి తలకొరివి పెట్టిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండలం లోని ఖాదర్‌పేట గ్రామానికి చెందిన కలకొండ లక్ష్మణ మూర్తి(50) బ్రెయిన్ సమస్యతో మంగళవారం ఉదయం తెల్లవారుజామున హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మరణించాడు. మృతునికి భార్య సంధ్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె ఇంటర్ ద్వితీయ సంవత్సరం, రెండవ అమ్మాయి ఏడవ తరగతి చదువుతున్నారు. మృతునికి కుమారులు లేకపోవడంతో పెద్ద కుమార్తె బ్రాహ్మిని తండ్రికి తలకొరివి పెట్టారు. ఇద్దరు అమ్మాయిలు తండ్రి మృతదేహంపై పడి ఏడుస్తూ నాన్న ఒక్క సారి లే నాన్న అని ఏడుస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

మృతుని కుటుంబానికి నాయకుల పరామర్శ

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఖాదర్ పేట గ్రామంలో మోడల్ స్కూల్ వైస్ చైర్మన్ కలకొండ లక్ష్మణమూర్తి (50) అకాల మరణం చెందాడు. మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను నాయకులు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి, మృత దేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మాజీ ఎంపీపీ జక్క అశోక్, సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న, మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, ఖాదర్‌పేట గ్రామ పార్టీ అధ్యక్షులు చింతం మహేందర్, సొసైటీ వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య యూత్ అధ్యక్షులు పెండ్లి రాజశేఖర్, బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు తోటకూర రాజేష్, పెంతల రవి, గూడ కుమారస్వామి, సింగిరెడ్డి మల్లయ్య, అరిగెల రాజు, ఎలుగాల చిన్న మల్లయ్య, పెండ్లి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

డీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఎంఈవో బైరి సరళ సమక్షంలో మండల డీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం 2025 క్యాలెండర్‌ను డీటీఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య ఆవిష్కరించారు. అలాగే మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల డీటీఎఫ్ క్యాలెండర్‌ను తహశీల్దార్ పణికుమార్ సమక్షంలో 2025 క్యాలెండర్‌ను ఘనంగా ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో డిటీఎఫ్ మండల అధ్యక్షులు అంగోతు భద్రయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనుపాటి పాపమ్మ, కప్పల కొమురయ్య, పడిదం కట్టస్వామి, ఉమాశంకర్, యాకయ్య స్వామి, వెంకటేశ్వర్లు, వీరన్న, మంజులరాణి, తారాసింగ్, ఎంఆర్‌సీ సిబ్బంది, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక దేవాలయాలే మన పాఠశాలలు

నవతెలంగాణ - పర్వతగిరి

సామాజిక దేవాలయాలే మన పాఠశాలలు అని వందే మాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్‌రావు అన్నారు. మండల కేంద్రం లోని జెడ్పీఎస్ ఎస్ పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు వంద శాతం ప్రాజెక్టులో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అధ్యక్షతన తల్లిదండ్రుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు వందేమాతరం రవీందర్ రావు మాట్లాడారు. సామాజిక దేవాలయాలే మన పాఠశాలలు అని చెబుతూ పాఠశాలలో చదువుకుంటున్న పదవ తరగతి విద్యార్థులు పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించి మన పాఠశాల గౌరవాన్ని పెంచాలని విద్యార్థులకు సూచించారు. ఈసమావేశంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు వెయ్యి గొంతులు విజయవంతం చేయాలి

- దప్పుకళాకారులు, ఎమ్మార్పీఎస్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ- పర్వతగిరి

లక్ష డప్పులు వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండలం లోని మంగళవారం చింతనెక్కొండ లో ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. గ్రామంలో లక్షడప్పులు వెయ్యి గొంతులు చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7న జరగబోయే కార్యక్రమానికి ప్రతి గ్రామంలో డప్పు కళానాయకులను మాదిగ జాతి యావత్‌ను చైతన్య పరుస్తూ అందులో భాగంగా పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ కమిటీలు కూడ వేయడం జరుగుతుందని తెలిపారు. ఈసందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా డప్పు కళాకారుల అధ్యక్షులు కేతపాక రాజు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మాసాని గోపాల్, మాజీ సర్పంచ్ చిన్నపాక శ్రీనివాస్, సీనియర్ డప్పు కళాకారులు నమిండ్ల శంకర్ ఆధ్వర్యంలో చింతనెక్కొండ గ్రామంలో డప్పు కళాకారుల కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా దబ్బెట చిరంజీవి, మాదిగ, ఉపాధ్యక్షులుగా తాళ్ల వెంకన్న, ప్రధాన కార్యదర్శిగా తాళ్ల యాకయ్య (చిన్న)కన్నం యాకూబ్, కోశాధికారిగా దబ్బెట యాకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షులుగా తాళ్ల యాకన్న ఉపాధ్యక్షులుగా దబ్బెట నరేష్, ప్రధాన కార్యదర్శిగా దబ్బెట యాలాద్రి, కోశాధికారిగా జీడి భాస్కర్, ముఖ్య సలహాదారులు దబ్బెట నరసయ్య, బొమ్మెర రాజు, జీడి గట్టయ్య జీడి ప్రసాద్, దబ్బెట నాగరాజులు ఎన్నికయ్యారు.



ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళీధర్

నవతెలంగాణ-తొర్రూరు



మహబూబాబాద్ జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గుండాల మురళీధర్ అన్నారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆశా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో డెలివరీలను పెంచడానికి కృషి చేయాలన్నారు. ప్రైవేట్ సంస్థలలో సి-సెక్షన్ల రేటును తగ్గించడానికి ఆయన సిబ్బందికి తగిన సూచనలు,సలహాలు చేశారు. ఈకార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుగునాకర్‌రాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లలిత, డాక్టర్ మీరాజ్, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ నందన, డాక్టర్ మానస, పీడీఎంవోలు, ఎంఎల్‌హెచ్‌పీలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం





- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు. పట్టణం తోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో 70 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.71 లక్షల 33 వేల 265 రూపాయల చెక్కులను మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందే విధంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నాడన్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నర్సింగారావు, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, వెంకట నారాయణ, చిత్తలూరి శ్రీనివాస్, ధరావత్ సోమన్న, మోత్కూరి రవీంద్రచారి, శ్రీనివాసాచారి, వెన్నం సోమిరెడ్డి, బాలకృష్ణ, దేవేందర్‌రాజు, ఇమ్మడి శ్రీనివాస్, అశోక్, దొంగరి శంకర్, బిజ్జాల అనిల్, మహేష్‌యాదవ్, చిట్టిమల్ల మహేష్, సాయిమల్లు, రమేష్‌నాయక్, సురేందర్, గోపి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టీయూ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎస్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలను సంఘ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకరా చారితో కలిసి స్థానిక ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.యాకూబ్ రెడ్డి, ఉపాధ్యక్షులు టి.చంద్ర ప్రకాష్, కార్యదర్శులు డి.చంద్రమౌళి, సీహెచ్ ప్రభాకర్‌రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారస్తులు పట్టణ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు



డివిజన్ కేంద్రమైన తొరూరు పట్టణం అభివృద్ధిలో వ్యాపారులు భాగస్వాములు కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్, డైరీ ని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి వ్యాపారస్తుల సహకారం అందించాలని, అన్ని వర్గాల ప్రజలు, వ్యాపారస్తులు ఈనూతన సంవత్సరంలో ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగ సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెరుమాళ్ళ చక్రపాణి, చలువాది సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి తల్లాడ హీరాధర్, కోశాధికారి చిదురాల శ్రీనివాస్, మాజీ అధ్యక్షులు పంజాల ఉపేందర్, రేగురి నర్సయ్య బిజ్జాల అనిల్ కుమార్, పంజాల ఉపేందర్, ఇమ్మడి రాంబాబు, గంజి విజయపాల్‌రెడ్డి, బిజ్జాల వెంకటరమణ, సామరామూర్తి, తోట శ్రీనివాస్, చీదర వీరన్న, మిన్నకంటి శ్రీనివాస్, రేగురి శ్రీనివాస్, మద్ది భాస్కర్, చిత్రపు పురుషోత్తం, బిజ్జాల ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షులు సోమరాజశేఖర్‌లు పాల్గొన్నారు.



గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

నవతెలంగాణ-తొర్రూరు/తొర్రూర్‌రూరల్

నెహ్రూ యువ కేంద్రం వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన బ్లాక్ స్థాయి క్రీడా పోటీల్లో విజేతలైన క్రీడాకారులకు మంగళవారం బహుమతులను అందజేశారు .బాలికల కబడ్డీ విభాగంలో మొదటి బహుమతి హరిపిరాల గ్రామ బాలికలు, ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ పాఠశాల బాలికలు, బాలికల బ్యాడ్మింటన్ విభాగంలో మొదటి బహుమతి ఇ.స్ఫూర్తి కంటాయిపాలెం, ద్వితీయ బహుమతి ఎ.ఐశ్వర్య హరిపిరాల, 200 మీటర్స్ రన్నింగ్ విభాగంలో మొదటి బహుమతి ఎస్‌డీ ఆసిఫా జిల్లా పరిషత్ హరిపిరాల, ద్వితీయ బహుమతి జె.నిఖిత జిల్లా పరిషత్ తొర్రూర్ బాలుర వాలీబాల్ విభాగంలో తొర్రూర్ హై స్కూల్ విద్యార్థులు మొదటి బహుమతి గెలుచుకున్నారు. ద్వితీయ బహుమతి కంటయపాలెం పాఠశాల విద్యార్థులు, బ్యాడ్మింటన్ విభాగంలో మొదటి బహుమతి వివేక్, ద్వితీయ బహుమతి సాయిప్రకాష్, రన్నింగ్ విభాగంలో మొదటి బహుమతి ఎ.నీలేష్ జడ్పీహెచ్‌ఎస్ కంటాయిపాలెం, ద్వితీయ బహుమతి ఎం.సాయి కృష్ణ జడ్పీహెచ్‌ఎస్ తొర్రూర్ గెలుచుకున్నారు. ఈకార్యక్రమంలో తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ పాల్గొని బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో పీఈటీలు, నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోతు వీరన్న నాయక్, యూత్ ప్రధాన కార్యదర్శి లునావత్ అఖిల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ..



నవతెలంగాణ-కొత్తగూడ

మండలంలోని ఓటాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆంగ్ల ఉపాధ్యాయులు, వన ప్రేమి డాక్టర్ పులుసం సాంబయ్య ఓటాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో పాటుగా ఎదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ మోడల్ క్వశ్చన్ బ్యాంక్స్‌ను తనసొంత ఖర్చుతో, ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఇంగ్లీష్ భాష అనేది గ్లోబల్, ఇంటర్నేషనల్, లింక్, లైబ్రరీ లాంగ్వేజ్ కావున చాలా కష్టపడి చదవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందుకోసమే పదవ తరగతి ఆంగ్లంలో 10/10 జీపీఏ సాధించుటకు ఈమోడల్ పేపర్స్ విద్యార్థులకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎండీ.మస్తాన్, వెంకటేశ్వర్లు, ధనసరి అంజయ్య, నాంపల్లి కృష్ణమోహన్, సుజాత, రామస్వామి, ఎలేంద్రలు పాల్గొన్నారు.

ప్రయివేటు ఆసుపత్రులలో ఫీజుల పెంపును విరమించుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రయివేటు ఆసుపత్రులలలో ఓపీ, మత్తు డాక్టర్ ఫీజుల పెంపును వెంటనే విరమించుకోవాలని సీపీఐ(ఎంఎల్) రాష్ట్ర నాయకులు మోడెం మల్లేషం డిమాండ్ చేశారు. మంగళవారం ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మల్లేషం మాట్లాడుతూ ఓపీ రూ.300 నుంచి 400లు, మత్తు డాక్టర్ ఫీజు రూ.2వేల నుంచి రూ.2500 వరకు పెంచుతున్న ఐఎంఏ నిర్ణయించడం సరైందికాదన్నారు. ఇప్పటికే వివిధ పరీక్షల పేరిట అధిక ఫీజులు వసూళ్లు చేస్తూ రోగులపై బిల్లుల భారం మోపుతున్నారన్నారు. ఆసుపత్రులలో బెడ్ చార్జీలు రూ.3వేల నుంచి 5వేల వరకు, డాక్టర్, నర్సు, ఇతర నిర్వహణ చార్జీలను వేసి రోగుల వద్ద అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్నారన్నారు. వెంటనే అధికారులు తనిఖీలు చేపట్టి ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి ఈర్ల పైడి, నాయకులు భూమా అశోక్, రామచందర్, బర్ల గౌరయ్యలు పాల్గొన్నారు.

కూలీల వాహనం బోల్తా

మానవత్వం చాటుకున్న బస్ డ్రైవర్

నవతెలంగాణ-కొత్తగూడ



ఖానాపురం మండలం చిలకమ్మనగర్ గ్రామ సమీపంలో తెల్లవారుజామున తుఫాను వాహనం బోల్తా పడింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కొత్తగూడ నుండి నర్సంపేట వైపు వెళ్తున్న పూనుగొండ్ల బస్సు ముస్లిం డ్రైవర్ ప్రమాదం జరిగిన అడవిలో ఆకలితో అలమటిస్తు కూర్చోని మంట కాగుతున్న మధ్యప్రదేశ్ కూలీల పిల్లలను చూసి రిటర్న్‌లో వస్తూ నర్సంపేటలో 20 మందికి టిఫిన్లు తన సొంత ఖర్చులతో తీసుకుని వారికి అందించి ఆకలి తీర్చారు. ఆడ్రైవర్ ఔన్నత్యానికి బస్సులో కూర్చున్న ప్రయాణికులందరు అభినందించారు.

విధుల్లో చేరిన ఉద్యోగులు

నవతెలంగాణ-గూడూరు



గత నెల రోజులుగా సమ్మె చేస్తున్న ఎంఆర్‌సీ సిబ్బంది, సీఆర్‌పీలు కేజీబీవీ బోధన సిబ్బంది, బోధనేతర సిబ్బంది మంగళవారం విధుల్లో చేరారు. మండల విద్యాశాఖ అధికారి రవికుమార్‌కు రిపోర్ట్ చేశారు.

మాజీ ఎంపీ రమేష్ బీదూరీపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-గార్ల:

కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిదూరీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎంపీపీమాళోత్ వెంకట్‌లాల్, మాజీ జడ్పీటీసి జాటోతు ఝాన్సీలక్ష్మీ బాయిలు డిమాండ్ చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళల పట్ల కనీసం గౌరవం లేకుండా కేంద్రంలో అధికారంలో పార్టీ కి చెందిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు, ఎంపీపై ప్రియాంక గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బిజెపి పార్టీకి మహిళల పట్ల ఉన్న గౌరవాన్ని తెలుపుతుందని విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు దేశ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఉన్నాయని, వెంటనే ప్రియాంక గాంధీకి బిజెపి నేత రమేష్ బిధూరి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు టి.కృష్ణగౌడ్, షంషద్ బేగం, షేక్ యాకూబ్ పాషా, బి.బాబూలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఫోరం జిల్లా కో-ఆర్డినేటర్‌గా కొండ వెంకన్న నియామకం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమాలు చేసిన ఉద్యమకారుల జిల్లా కో-ఆర్డినేటర్‌గాతొర్రూర్ మండలం హరిపిరాల గ్రామానికి చెందిన కొండ వెంకన్నను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ మంగళవారం నియామక పత్రం విడుదల చేశారు. ఈమేరకు కొండా వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒడిదుడుకులను ఎదుర్కొని రాష్ట్ర సాధన సాధించడంలో సఫలమయ్యామని, అదేవిధంగా ఉద్యమకారుల హక్కుల కోసం పోరాడడానికి తన వంతుగా కృషి చేస్తానన్నారు. తన జిల్లా కో-ఆర్డినేటర్ నియామకానికి సహకరించిన రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు పోతి జ్యోతిరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ నందగిరి రజినీకాంత్, అధికార ప్రతినిధి చల్లా వెంకన్న, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ముద్దసాని వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు గుద్దేటి మల్లన్న, ఉద్యమకారుల సీనియర్ నాయకుడు నర్సింహారెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆనపురపు వెంకన్న, మండల అధ్యక్షుడు తాళ్ళ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి కొదునూరు సధాకర్, కమిటీ సభ్యులకు, ఉద్యమకారులకు ధన్యవాదాలు తెలిపారు.

నేషనల్ అవార్డు గ్రహీత కిన్నెర మల్లయ్యకు ఘన సన్మానం

నవతెలంగాణ-కురవి



మండల కేంద్రానికి చెందిన దళిత నాయకుడు కిన్నెర మల్లయ్యకు సావిత్రిబాయి పూలే ఎక్సలెంట్ జాతీయ అవార్డు వరించిన సంద ర్భంగా కురవి మండల కేంద్రంలోని పుర ప్రముఖులు ఘనంగా సన్మానించారు. ఇట్టి అవార్డు కేంద్ర మాజీ మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాల చారి, ఫిల్మ్ మహా అకాడమీ చైర్మన్ ప్రతాపని రామకృష్ణ గౌడ్, దైవాజ్ఞ శర్మ ఎం.శోభారాణి సినీనటుడు మాణిక్, నిర్వాహకులు దైద వెంకన్న అనిత దంపతుల చేతుల మీదుగా అవార్డు ప్రదానం జరిగిందని తెలిపారు. ఈకార్యక్రమంలో గొల్లపల్లి రజినీకాంత్, ఆవిరె, మోహన్ రావు బాలగాని శ్రీనివాస్, చిన్నం గణేష్, బాదే వీరభద్రం, కొర్ని అనిల్, బండి మల్లయ్య దైద వీరయ్య కిన్నెర ఉపేందర్, పాషా, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు ఆదుకోవడం అభినందనీయం

తహసిల్దార్ డి.సైదులు

కుట్టుమిషన్ల పంపిణీ

నవతెలంగాణ- మరిపెడ



వరద ప్రభావంలో చిక్కుకొని ఆర్థికంగా నష్టపోయిన సీతారాంతండా బాధితులను ఆదుకోవడం అభినందనీయమని మరిపెడ తహసిల్దార్ డి.సైదులు అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఏడు కుటుంబాలకు కుట్టు మిషన్లు, కూరగాయ బండ్లు, కిరాణం సరుకులు, తదితర చిరు వ్యాపారాలు చేసుకునే వారికి వస్తువు రూపంలో సహాయం చేశారు. ఈ పంపిణీ కార్యక్రమం తహసిల్దార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్‌సుచిత్ర, ఆర్ఐ ఆర్ శరత్ చంద్ర, మేనేజర్ రాములు, టీం సభ్యులు సతీష్, రమేష్, తండ ధర్మారం పంచాయితీ కార్యదర్శి ఎం.విజయ కుమారి, అజ్మీర శైలజ, మూడు శిరీష, గుగులోతు సంపూర్ణ, గూగులోత్ నీల, గుగులోతు ఆశ, బానోతు కాంతి, గుగులోతు ద్వాలి, తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-కురవి

మండలములోని రాజోలు శివారు హరిదాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బాలు తండాకు చెందిన భూక్య సుగుణ (45) అనారోగ్యంతో మృతి చెందగా ఆమెకి ఇద్దరు కూతుర్లు విజయ, రాజేశ్వరిలు ఉన్నారు. మంగళవారం అనారోగ్యంతో మరణించిన సుగుణ కుటుంబానికి విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాలోతు రామారావు చేతుల మీదుగా ఆ నిరుపేద కుటుంబానికి రూ.పదివేలు ఆర్థికసాయం అందజేశారు.

విద్యుత్‌లైన్ల మంజూరీకై పోడు భూముల పరిశీలన

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని నామలపాడు ధర్మాపురం గ్రామానికి చెందిన ఆదివాసి గిరిజన ప్రజలు సాగు చేసుకుంటున్న పోడు భూములలో విద్యుత్ లైన్ల మంజూరికై మంగళవారం విద్యుత్ శాఖ డీఈ విజయ్ కుమార్ ఆ భూములను పరిశీలించారు. ఈకార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ చల్లా సురేష్, ధనసరి వీరభద్రం, సైదులు, ధార రఘుపతి, రాంమ్మూర్తి, జంపన్న, రాందాసు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

10/10 జీపీఏ లక్ష్యంగా కష్టపడాలి

డీఈవో ఎ.రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-బయ్యారం:

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు పదవతరగతిలో 10/10 జీపీఏ లక్ష్యంగా కష్టపడాలని డీఈవో ఎ.రవీందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలను ఆయన సందర్శించారు. పదో తరగతి విద్యార్థులకు, అదే పాఠశాలలో బోధిస్తున్న ఉపాధ్యాయులు దాతలుగా మారి స్టడీ మెటీరియల్స్‌ను డీఈఓ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్రచారి, ఎఎంవో ఆజాద్, డీసీజీవో విజయకుమారి, ఉపాధ్యాయులు కె.భిక్షం, ధనుంజయ, లక్ష్మీనారాయణ, దస్తగిరి, రవీందర్, కొలిపాక శ్రీనివాస్, సుధాకర్, వి.శ్రీనివాస్, లక్ష్మయ్య అరుణ, శోభకుమారి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహుకరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని బడితండా గ్రామపంచాయతీ పరిధిలోని వరంబడి తండా ప్రభుత్వ పాఠశాలకు ఆపాఠశాల అమ్ ఆదర్శ కమిటీ చైర్మన్ భూక్య స్వరూపం మోహన్ బీరువాను పాఠశాలకు బహూకరించినట్లు మేచరాజుపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు మంగతాయి తెలిపారు. మంగళవారం బీరువాను పాఠశాలలో అందజేశారు. ఈసందర్భంగా వారిని అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రావుల దేవేందర్, దాత అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ భూక్య స్వరూప మోహన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్, సీఆర్పీ కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

ఈనెల 9 న డిమాండ్స్‌డే ను జయప్రదం చేయండి

నవతెలంగాణ-నెల్లికుదురు

దేశవ్యాప్తంగా రైతాంగ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జనవరి 9న డిమాండ్స్‌డేను జయప్రదం చేయాలని అఖిలభారత యునైటెడ్ రైతు సంఘం (ఏఐయుకేఎస్) తొర్రూర్ డివిజన్ కార్యదర్శి జక్కుల యాకయ్య అన్నారు. రైతు సంఘం ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో మంగళవారం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో కేశవులు, రవీందర్, కొమురయ్య, సాంబయ్య, యాకయ్య వెంకన్న, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మిర్చి తోట క్షేత్ర ప్రదర్శన

నవతెలంగాణ-గార్ల:

మిర్చి తోటలో అధిక దిగుబడి, అత్యధిక రాబడి నిచ్చు హైబ్రీడ్ మిరప సన్న రకం, ముదురు ఎరుపు రంగులో ఉండి అధిక ఘాటు కలిగి, ఆయిల్ శాతం ఎక్కువమొక్కలు, కొమ్మలు దఢముగా వ్యాపిస్తాయని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అక్షయ్, డిస్ట్రిబ్యూటర్ గ్రీస్ సీడ్స్ (ఖమ్మం) లింగాల సురేష్‌లు అన్నారు. మండలంలోని గోపాలపురం పంచాయతీ ఆంగోతు తండాలో ఆంగోతు గోగ్యా నాయక్ పండించిన లౌక్య సీడ్స్ కంపెనీకి చెందిన విత్తనం శరణ్య 151 మిర్చి తోటను మంగళవారం సంబంధిత కంపెనీ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మిర్చి పండించిన రైతు గోగ్యానాయక్‌ను శాలువాతో సన్మానించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
బుధవారం | జనవరి 08, 2025 | www.navatelangana.com

ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు



నవతెలంగాణ-బచ్చన్నపేట

ఈ విద్యా సంవత్సరం 10వ తరగతిలో బచ్చన్నపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు 10 జీపిఏ సాధిస్తే వారందరికీ రూ.10వేల ఆర్థిక సహాయం ప్రోత్సాహకంగా ఆయా పాఠశాలలకి కూడా రూ.10వేల ఆర్థిక సహాయం అందిస్తానని ఆదిరెడ్డి అకాడమీ ట్రస్ట్ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి ప్రకటించారు. మంగళవారం మం డల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎంలు, తల్లిదండ్రుల సమావేశం ఎంఈవో ఇర్రి వెంకట్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా హాజరైన నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఎంఈవో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మార్చిలో జరిగే 10వ తరగతి వార్షిక పరీక్షలో ఉత్తమ ఫలితాలు,10 జీపీఏ సాధించేందుకు ప్రతీ ఒక్కరు కీలకమన్నారు. విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక తరగతులకు ఆదిరెడ్డి అకాడమీ వారి సహాయంతో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, అరుంధతి బాలకిషన్ రావు మధుకర్ రెడ్డి ఇంద్రసేనారెడ్డి సుధాకర్ విజయలక్ష్మి గిరీష్ యాకస్వామి ట్రస్ట్ జనగామ జిల్లా బాధ్యులు గొట్టె కనకయ్య మరియు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం నూతన మండల కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంలో మంగళవారం మున్నూరు కాపు సంఘం నూతన మండల కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా కడారి వెంకన్న పటేల్ ఉపాధ్యక్షులుగా శీలం శ్రీహరి పటేల్ సుంకరనేని శశి పటేల్ తోట కరుణాకర్ పటేల్ ప్రధాన కార్యదర్శిగా గట్టు వెంకన్న పటేల్ ముత్యాల వెంకన్న పటేల్ కార్యదర్శులుగా తులసి సోమరాములు పటేల్ జక్కుల శేఖర్ పటేల్ మలుగు కుమారస్వామి పటేల్ కార్యవర్గ సభ్యులుగా నేతి వెంకన్న పటేల్ నేతి సమ్మయ్య పటేల్ ఉల్లి పిచ్చే పటేల్ గట్టు యాదగిరి పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని మల్లంపల్లికి చెందిన గర్వాంధుల అశోక్ అనారోగ్యంతో మతి చెందడంతో చిలకన భాస్కర్ సహకారంతో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అశోక్ కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులను ట్రస్టు చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీష్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

రమేష్ బిధురిని వెంటనే బీజేపీ నుండి సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-నర్మెట్ట

వయానాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ గారి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురి ని వెంటనే బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని యువజన కాంగ్రెస్ జనగామ జిల్లా కార్యదర్శి పరీదుల లింగరాజు గౌడ్ డిమాండ్ చేశారు అదే విధంగా గాంధీ భవన్ ఎదుట శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులపై కర్రలతో,రాళ్ళతో,కుర్చీలతో దాడికి పాల్పడిన బిజెపి నాయకులు తీరు మార్చుకొని మహిళలపై ఇలా మాట్లాడిన వారిపై వెంటనే చర్యలు తీసుకొని మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-లింగాలఘణపురం

హైదరాబాదులోని తెలంగాణ పాడి పరిశ్రమ అభివద్ధి సహకార సమైక్య లిమిటెడ్ చైర్మన్ గుత్త అమిత్ రెడ్డి , మేనేజింగ్ డైరెక్టర్ కె చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జనగామ జిల్లా నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఆవిష్క రించడం జరిగింది . పాల బిల్లులు ఆలస్యం అవుతున్నాయి దాన్ని తొందరగా పాడి రైతు లకు బిల్లులు చెల్లించాలని మాట్లాడడం జరిగింది . మినరల్ మిక్చర్ క్యాల్షియం సబ్సిడీ మీద ఇవ్వాలని కోరడం జరిగింది. పై విషయాన్ని స్థానికులంగా స్పందించి వెంటనే చెల్లి స్తామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా పాల ఉత్పత్తి దారు ల అధ్యక్షులు కాసారం ధర్మారెడ్డి ఉపాధ్యక్షులు దామెర్ నాగరాజు, డిప్యూటీ డైరెక్టర్ డి స త్యనారాయణయాదవ్, పిఅండ్ఐ మేనేజర్ హరికృష్ణ, పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ డాక్టర్ నరేష్‌యాదవ్, స్టేషన ఘనపురం మేనేజర్ లింగారెడ్డి, జనగామ మండల అధ్య క్షులు కుర్రేముల శ్రీనివాస బచ్చన్నపేట అధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి తరిగొప్పుల మండలం అధ్యక్షులు జొన్నగాని రాజు, లింగాల గణపురం అధ్యక్షురాలు ఆలేటి రాధమ్మ , వడ్లకొండ అధ్యక్షులు గోనె మధు తదితరులు పాల్గొన్నారు.

జాతర నాటికి పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని బమ్మెర శివారులో సంక్రాంతి సందర్భంగా అంగరంగ వైభవంగా ని ర్వహించే ఆలేటి ఎల్లవ్వ జాతర నాటికి పనులు పూర్తి చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ సూచించారు. మంగళవారం ఆలేటి ఎల్లవ్వ ఆలయం వద్ద పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర సందర్భంగా వేలాది భక్తులు తరలివస్తారని, భక్తులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ల సహకారంతో ఆలయాన్ని మరింత అభివద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.



రేవంత్‌కు ప్రజలను కుదువబెట్టిన కడియం : డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కష్టపడి కడియంను నియోజక వర్గానికి ఎమ్మెల్యేగా గెలిపిస్తే, తనకూతురి రాజకీయ భవిష్యత్తు కోసం నియోజక వర్గ ప్రజలను రేవంత్‌రెడ్డికి కుదువపెట్టింది కడియం శ్రీహరి అని మాజీ ఉపముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు సాగునీరు అందని ఏఒక్క గ్రామం ఉండొద్దని బీఆర్ఎస్ పాలనలో ప్రస్తుత జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో మాజీ సీఎం కేసీఆర్ ను కలిసి రూ.104కోట్లు మంజూరీ చేయించామని తెలిపారు. నాడు బీఆర్ఎస్ గురించి గొప్పగా మాట్లాడిన కడియం బీఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు భుజాలపై వేసుకుని ఎమ్మెల్యేగా గెలిపిస్తే, రేవంత్ రెడ్డితో చీకటిఒప్పందం చేసుకుని, నిస్సిగ్గుగా పార్టీ మారినట్లు విమర్శించారు. ఏమాత్రం విలువలున్నా బీఆర్ఎస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీలో కేసీఆర్ చలవతో అన్ని హెూదాల్లో పనిచేసిన పార్టీ, నాయకులు కేసీఆర్, కేటీఆర్ ను విమర్శించడం కడియంకు తగునా..? అని ప్రశ్నించారు. దివంగత సీఎం వైఎస్ఆర్ హయంలో దేవాదుల ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేఖిస్తూ, నీటిని విడుదల చేయవద్దని లిఫ్ట్ తాళంచెవిని రిజర్వాయర్ నీళ్ళల్లో పడేసింది.. కడియమని, దేవాదుల వ్యతిరేక కర్తగా కడియంను



వర్ణించారు.

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ ఊరులో తిరగనీయబోనీయమని సవాల్ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల కుమార్, మాజీ సర్పంచ్ తాటికొండ సురేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మండల అధ్యక్షులు మాచర్ల గణేష్, బత్తుల రాజన్ బాబు, మాతంగి దేవయ్య, మారేపల్లి ప్రసాద్, గుండె మల్లేష్, ఆకారపు అశోక్, చింత శ్రీనివాస్, హీరా సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే కడియం



నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సర్వశక్తుల కృషి చేస్తున్నానని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. హన్మకొండ కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్యే నివాసంలో పెద్దపెండ్యాల గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కుడా అధికారులు, గ్రామ ముఖ్య నాయకులతో ఎంపీ డాక్టర్ కడియం కావ్యతో కలిసి ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పెద్దపెండ్యాల గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు గ్రామ అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పెద్దపెండ్యాల గ్రామంలో రూ.1కోటి 60లక్షల కూడా నిధులతో 1.45 కిలోమీటర్ల సిసి రోడ్డు మంజూరైందని తెలిపారు. 26 ఫిట్ల వెడల్పుతో రెండు వైపులా డ్రైనేజి నిర్మాణం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ రోడ్డు నిర్మాణానికి గ్రామస్తుల సహకారం అవసమని రోడ్డు వెడల్పులో ఇల్లుకోల్పోయే యజమానులతో గ్రామ ప్రజా ప్రతినిధులు, నాయకులు మాట్లాడి ఒప్పించాలనిసూచించారు. గ్రామస్తులుసహకరిస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమ అందుకు గ్రామస్తులంతా ఒక్క తాటిపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కుడా అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ సంఘం నూతన కమిటీ



నవతెలంగాణ-దేవరుప్పుల

మండల నాయిబ్రాహ్మణ సేవా సంఘం మండల నూతన అధ్యక్షుడుగా ముత్యాల సత్తయ్య ,ప్రధాన కార్యదర్శిగా మర్రిపెల్లి సైదులను ఎన్నుకున్నట్టు అ సంఘం జిల్లా అధ్యక్షుడు అరిగెల శ్రీరాములు తెలిపారు మంగళవారం మండల కేంద్రంలోని అక్షర గార్డెన్స్ లో మండల నాయి బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన శ్రీరాములు మాట్లాడుతూ చేతి వత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం దోహదపడాలని ఆర్థికంగా వెనుకబడిన నాయిబ్రాహ్మణకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్వేలి రఘుపతి, సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోత్తపెల్లి వెంకటెష్ మండలం లోని అన్ని గ్రామాల నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మహాప్రదర్శనను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-లింగాలఘణపురం

ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మందకష్ణ మాదిగ సారథ్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ మహానగరంలో "వేయి గొంతులు-లక్ష డప్పుల మహాప్రదర్శన" ని నిర్వహిస్తున్నామని ఈ మహా ప్రదర్శనకు మండే మాదిగల గుండె చప్పుడును వినిపించేందుకు లక్ష డప్పులై దండోరా ఏసేందుకు ఇంటికొక డప్పుతో హైదరాబాద్ కు తరలి రావాలని దండోరా కళామండలి రాష్ట్ర కమిటీ నాయకుడు గట్ట గల్ల సంజీవ, జిల్లా అధ్యక్షులు గజవెల్లి ప్రతాప్‌లు పిలుపునిచ్చారు. మంగళ వారం రాత్రి మండలంలోని నెల్లుట్లలో ఎమ్మార్పీఎస్, దండోరా కళామండలి ఆధ్వర్యంలో గ్రామ ప్రధాన కూడలిలో డప్పుల ప్రదర్శన చేసి వెయి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన విజయవంతం కోసం మాదిగలతో చైతన్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కళామండలి మండల అధ్యక్షులు మిడతపల్లి పరశురాములు అధ్యక్షతన నిర్వహించగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల్ల ఉపేందర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, కడారి శ్రీను తో కలిసి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నల్ల ఆంజనేయులు చిటూరి రాములు, నల్ల ఉపేందర్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు నాగరాజు మాదిగ నల్ల స్వామి మాదిగ నల్ల భాస్కర్ మాదిగ డప్పు కళాకారులు జన చైతన్య జానపద డప్పు కళాబందం నలుట్ల బాధ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.